


# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

సోమవారం 29 డిసెంబర్ 2025

పేజీలు 11

# ఆకలి చదువులు

# అధికారులకు పట్టవా..!

- ప్రభుత్వ పాఠశాలల్లో పది విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం
- ఉదయం 8 నుంచి సాయంత్రం 6వరకు పాఠశాలల్లోనే మగ్గుతున్న వైనం
- మధ్యాహ్నం తిన్న ఆహారమే దిక్కు... రాత్రి ఇంటికి వెళ్లేవరకు కడుపు కాళాల్సిందే...
- వందరోజుల ప్రణాళిక అమలవుతున్న పాఠశాలల్లో పరిస్థితి దారుణం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాలను మెరుగు పరుచుకుని పరువు దక్కించుకోవాలనే ఉద్దేశంతో అధికారులు వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని చూస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం పదవ తరగతి చదువున్న విద్యార్థులకు ప్రత్యేకంగా ఉదయం, సాయంత్రం గంట నుంచి గంటన్నర పాటు ప్రత్యేక తరగతులు నిర్వహించి ప్రతి రోజు స్లిప్ టెస్టను ఏర్పాటు చేసి సాధించిన మార్కులను ప్రత్యేక యాప్లో అప్లోడ్ చేయడమే ఈ వందరోజుల ప్రణాళిక లక్ష్యం. అయితే అధికారుల అంచనాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆ ప్రణాళిక అమలుకు నోచుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. అమలు జరుగుతున్న పాఠశాలల్లో సైతం విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

5లో..



వీధుల్లో కుక్కల స్వైర విహారం

# కుక్కలు.. బాబోయ్.. కుక్కలు..



ఒక నెల రోజుల్లోనే 60 మందికి చికిత్సలు

కుక్కల బెడద అరికట్టని అధికారులు

భయాందోళనలో ప్రజలు

**పెనుమూరు, మేజర్ న్యూస్** మండల కేంద్రం మైన పెనుమూరు లో రాత్రి, పగలు తేడా లేకుండా వీధి కుక్కలు పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తూ ప్రజలను, వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురి చేస్తున్నాయి. వీధి కుక్కల పై నియంత్రణ లేకుండా పోవడంతో వాటి సంఖ్య రోజు రోజుకూ పెరుగుతున్నాయి. వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ చిన్న పిల్లలతో పాటు పెద్దవారి పై దాడులు చేస్తుండడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అంతేగాకుండా ద్విచక్ర వాహనాలకు వీధి కుక్కలు అడ్డుగా రావడంతో వాహన దారులు పడిపోయిన ఘటనలు కూడా ఉన్నాయని వాహన దారులు వాపోతున్నారు. కుక్కల బెడద ఎక్కువగా

మిగతా 2లో..

5 లో



# పోడి జేనులో జల్లికట్టు జోష్..

- ముందే వచ్చిన సంక్రాంతి
- కోడె గిత్తలు హుషారు
- కోడెగిత్తలను నిలువురించే క్రమంలో పలువురికి గాయాలు
- పట్టీలు దక్కించుకున్న ఆనందంలో యువకులు
- జనసంద్రంగా మారిన పోడిజేను





# నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

4లో..



# శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పిల్లలు శారీరక ఆరోగ్య మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయని, ఆ దశగా క్రీడలలో పిల్లలను ప్రోత్సహించాలని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు పిలుపునిచ్చారు. ఫేస్-3 ఎంటర్టైన్మెంట్స్ ఆధ్వర్యంలో న్యూ ఇండియా బేబీ ఒలింపిక్ గేమ్స్-సెకండ్ ఎడిషన్ ను ఘనంగా ప్రారంభించారు. తిమ్మి నాయుడుపాలెం ఎంజీ స్పోర్ట్స్ లో జరిగిన కార్యక్రమానికి శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్యఅతిథిగా హాజరై క్రీడ పోటీలను జ్యోతి ప్రజ్వలన

మిగతా 2లో..

## కుక్కలు బాబోయ్..కుక్కలు..

మొదటిపేజీ తరువాయి



ఉండడంతో పిల్లలను ఇంటి నుంచి బయటకు పంపించాలంటేనే భయంగా ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక నెల రోజులకు పెనుమూరు మండల పరిధిలో సుమారు 40 నుంచి 60 మందికి కుక్క కాటుక టీకాలు వేయడం జరిగిందని మండల వైద్యాధికారులు తెలిపారు. ఈ కుక్కల ద్విచక్ర వాహనాలపై దాడులు చేయడంతో రోజుకు ఇద్దరు లేక ముగ్గురు గాయాల పాలవుతున్నారని కాబోతున్నారు. ఇది ఇలా ఉండగా కొన్ని రోజుల క్రితం పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల సమీపంలో కుక్కలు వీరవిహారం చేయడంతో భయభ్రాంతులకు గురయ్యారు. వివిధ పాఠశాలల్లో కుక్కలు క్లాస్ రూముల వద్ద కలియ తిరుగుతుండడంతో విద్యార్థులు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్న వీధి కుక్కల విషయంలో గ్రామపంచాయతీ సిబ్బంది, అధికారులు కానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో తిరుగుతున్న వీధి కుక్కలు విద్యార్థులను కరిస్తే బాధ్యత ఎవరు వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. విచ్చలవిడిగా కుక్కలు పాఠశాలల ఆవరణలో కలియ తిరుగుతున్న పట్టించుకోని పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## శారీరక ఆరోగ్యానికి క్రీడలు దోహదం



చేసి ఆరంభించారు. ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే పిల్లలు శరీర కదలికలు, సమతుల్యత, సమన్వయం వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందేందుకు ఈ గేమ్స్ ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీలు పిల్లల్లో చురుకుదనం, శక్తి పెంపొందించడంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని తెలిపారు. జట్టుగా పని చేయడం, భాగస్వామ్యం, సాధారణ నియమాలను పాటించడం వంటి విలువలు చిన్నప్పటి నుంచే అలవడతాయని పేర్కొన్నారు. బేబీ ఒలింపిక్ గేమ్స్ ద్వారా పిల్లల్లో ఆనందాన్ని పెంచడమే కాకుండా, ఆరోగ్యకరమైన జీవనశైలికి పునాది పడుతుందని ఆయన తెలిపారు. అనంతరం పిల్లల వారి తల్లిదండ్రులతో ఆప్యాయంగా ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో బేబీ ఒలింపిక్ గేమ్స్ నిర్వాహకులు శ్రీకర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ తోట వాసు, మారుతి హాస్పిటల్ అధినేత డాక్టర్ మారుతీ కృష్ణ, కీర్తి, మదర్ హాస్పిటల్ పద్మజ, తానికొండ రంజిత్ నాయుడు, మధు, పవన్, గోపి పాల్గొన్నారు.

# విజేతగా తిరుపతి భాష్యం బాలురు జట్టు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గత పది రోజుల నుంచి జరిగిన భాష్యం జోనల్ స్పోర్ట్స్ మీట్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి కబడ్డీ క్రీడల్లో ప్రతిభ కనబరిచి జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ ఆదేశాల మేరకు ఆదివారం న్యూ బాలాజీ కాలనీ లోని



భాష్యం జెడ్ సి ఓ క్యాంపస్ నందు జరిగిన జోనల్ స్పోర్ట్స్ పోటీలను జోనల్ ఇంచార్జి లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి ప్రసంగించారు. భాష్యం విద్యాసంస్థలు విద్యారంగంలో నిరంతరం విజయాలను సాధిస్తూ భాష్యం క్యాంపస్ల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలుతో పాటు మానసిక దృఢత్వం పెంపుకు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. క్రీడ పోటీల్లో భాగంగా బాలికలకు కు ఖోఖో, త్రో బాల్, చెస్, కారమ్స్ రిలే రన్నింగ్ రేస్ నిర్వహించారు. అలాగే బాలుర విభాగంలో కబడ్డీ, రిలే రన్నింగ్ రేస్, చెస్ కేరమ్స్ పోటీలు నిర్వహించారు. ఇందులో మదనపల్లి పుంగనూరు బాలికల టీం ఖోఖో లో విజయం సాధించగా తిరుపతి బాలికల టీం త్రో - బాల్ లో విజయం సాధించారు. బాలుర విభాగంలో తిరుపతి బాలుర టీం కబడ్డీ విజేతగా నిలిచారు. విజేతలకు జోనల్ ఇంచార్జి లక్ష్మణ్ చేతుల మీదుగా బహుమతులు కప్స్ మెడల్స్ మేమెంటోస్ ఛాంపియన్ ట్రోఫీలను అందజేశారు. ఇందులో గెలుపొందిన జట్లు జనవరి 3వ తేదీన వేంకటగిరి, తిరుపతి జరిగే ఇంటర్ జోనల్ పోటీలలో ప్రకాశం జోన్ తో పోటీ తలపడనున్నాయి. ఈ కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల బ్రాంచ్ ప్రిన్సిపాల్స్, వ్యాయామ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అంధత్వ నివారనే జైన్ సంఘం ప్రధాన లక్ష్యం

**- జైన్ సంఘం జిల్లా అధ్యక్షులు సుభాష్ జైన్**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** అంధత్వ నివారణే ప్రధాన లక్ష్యంగా జైన్ సంఘం అంధత్వ సమస్యలు కలిగిన పేదలకు ఉచిత నేత్ర చికిత్సతో పాటు వసతులు కల్పిస్తున్నదని జైన్ సంఘం జిల్లా అధ్యక్షులు సుభాష్ జైన్ తెలిపారు. ఆదివారం నగరం లోని స్థానిక రాములు గుడి వీధి నందు గల జైన్ సంఘం ప్రార్థనా మందిరంలో ఎస్ వి అరవింద్ ఐ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో నేత్ర చికిత్స కార్యక్రమంను చేపట్టి 149 మందికి పరీక్షలు నిర్వహించారు, 49 మందికి ఆపరేషన్ చేయాల్సి ఉందని వైద్యులు చెప్పడంతో వారికి కావలసిన





సౌకర్యాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుభాష్ జైన్ మీడియాతో మాట్లాడుతూ చిత్తూరు నగర ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు సహితం నేత్ర చికిత్స చెపడుతున్నామని గత నెల 48 మందికి ఆపరేషన్ చేయడం జరిగిందని వారందరికీ ఈ ఆదివారం రివ్యూ చెకప్ చేశామన్నారు. రోడ్డు భద్రత నియమాలను అందరూ పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్రానం ధరించాలని, వైద్యుడు తప్పు చేస్తే ఒక ప్రాణం పోతుందని, కానీ డ్రైవర్ తప్పు చేస్తే అనేకమంది ప్రాణాలు పోవడానికి కారకుడు అవుతాడని కావున రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు.

## ఎన్ఎస్ఈయూలో వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్: జాతీయ సంస్కృత వర్సిటీలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన పలు ఉద్యోగాలకు వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు వర్సిటీ అధికారులు తెలిపారు. ఇందులో పాజెక్ట్ ఫెలో ఒకటి, డెటా ఎంట్రీ ఆపరేటర్ కమ్ ప్రూఫ్ రీడర్ పోస్టులు నాలుగు పోస్టులు ఉన్నాయని తెలిపారు. పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్ సైట్ ను సంప్రదించాలని సూచించారు.

## సత్యవేడు నియోజకవర్గ నాయకులతో పార్టీ బలోపేతానికి కీలక సమావేశం

**సత్యవేడు, మేజర్ న్యూస్:** సత్యవేడు నియోజకవర్గ నాయకులతో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మీ సమావేశమయ్యారు. ఆమె పార్టీ కార్యక్రమాలు, రాబోయే రాజకీయ వ్యూహాలు, ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో సత్యవేడు నియోజకవర్గ పార్టీ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి పాల్గొని, నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు.కార్యకర్తల ఐక్యతతోనే పార్టీ మరింత బలంగా ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు.పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో విశ్వాసం పెంచేలా నాయకులు పనిచేయాలని నిర్ణయించారు.రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా పనబాక లక్ష్మీ వెల్లడించారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం ప్రచారం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** జనవరి మాసంలో ఉత్తరాయణం, భోగి, సంక్రాంతి పండుగల విశిష్టత ను తెలియజేయడానికి తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణం గాంధీ వీధి పరిసర ప్రాంతాల్లో ఆదివారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి కమిటీ సభ్యులు ఆధ్వర్యం లో శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు గురువు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం. నిర్వహించారు.ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేస్తూ పండుగల అంతరార్థంను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి తెలిపారు. ఈ కార్యక్ర



మంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక శ్రీకాళహస్తి కమిటీ అధ్యక్షుడు సభ్యులు చింత సుబ్రహ్మణ్యం, చింత వెంకటలక్ష్మి, చింత అమరావతి, వెంకటరత్నమ్మ, బి.సురేష్ యాదవ్ లు పాల్గొన్నారు.




## ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**పుంగనూరు, మేజర్ న్యూస్:** మున్సిపల్ కార్మిక యూనియన్ సమావేశం ఆదివారం పట్టణంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్సోర్సింగ్లో పని చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేసి, హెల్త్ కార్డ్ లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్మిక సంఘ నాయకులు శ్రీరాములు, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు పరీక్షలతో గుండె జబ్బుల నుంచి రక్షణ

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ముందస్తు వైద్య పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా ప్రమాదకర గుండె జబ్బుల నుంచి రక్షణ పొందవచ్చని జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు చెప్పారు. బెంగళూరు, వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం చిత్తూరు రూరల్ మండలం తుమ్మెదపాలెం గ్రామంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చింది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు తరలివచ్చి ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైదేహి ఆసుపత్రి చెందిన గుండె వైద్య నిపుణులు వైద్య పరీక్షలు



నిర్వహించారు. గుండెకు సంబంధించి ఈసీజీ, రక్త పరీక్షలు ఉచితంగా చేసి, అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో 240మంది వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు వైదేహి ఆసుపత్రి కోఆర్డినేటర్ డా. లోకేష్ భరణి తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా తెదేపా కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, రూరల్ మండలం తెదేపా అధ్యక్షుడు రఘు, టిడిపి అధ్యక్షుడు ఉదయ్ కుమార్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో చెలగాటం ఆడుతున్న విద్యుత్ అధికారులు

**బీఎన్ కండ్రిగ, మేజర్ న్యూస్:** మండలం లోని పల్లమాల సబ్ స్టేషన్ పరిధిలోని కారకొల్లు లైన్ కి సంబందించిన 3 ఫేస్ ప్రతి రోజు ఎల్ సీ పేరుతో 1 నుండి 2 గంటల వరకు కరెంట్ ఇవ్వకుండా రైతుల ను ఇబ్బంది పెడుతున్నారు. సబ్ స్టేషన్ కి ఫోన్ చేసి అడిగిన మేము ఇంతే



ఎవరికీ చెప్పుకుంటావో చెప్పు కో అని సమాధానం చెప్తున్నారు.సంబంధిత ఏ ఈ కి చేసిన ఫోన్ చేసిన సమాధానం పట్టించుకోకపోగా ఎటకారం గా హేళన గా మాట్లాడుతున్నారు.కావున పై విషయం పై ఉన్నత అధికారులు తగు చర్యలు తీసుకొని కరెంట్ కోతలు లేకుండా చూస్తారని రైతులు ప్రార్థిస్తున్నారు.

# నేడు నగర పాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో నేడు ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# నూతన సంవత్సర వేడుకలకు సిద్దేశ్వర స్వామి ఆలయం ముస్తాబు

**– క్యూలైన్ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు**



**యర్రావారి పాలెం, మేజర్ న్యూస్:** నూతన సంవత్సర వేడుకలకు తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం ముస్తాబవుతోంది. యర్రావారిపాలెం మండల ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్, తలకోన ఆలయ ఈవో రవీంద్ర రాజు క్యూ లైన్ ల ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. భక్తులకు స్వామి వారిని దర్శించుకునేందుకు క్యూలైన్ ను ఏర్పాటు చేశారు. భక్తులకు రాకపోకలకు అంతరాయం లేకుండా వాహనాలు నిలపడానికి స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలకు తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో రద్దీ ఎక్కువగా ఉంటుందని ముందస్తుగా క్యూలైన్ లను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకం లేకుండా, ట్రాఫిక్ సమస్య లేకుండా చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాలు నిలవడానికి ప్రత్యేకంగా స్థలానికి కేటాయించడం జరిగిందన్నారు. ఎలాంటి ఆటంకాలు, సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

# అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**చిట్టమూరు మేజర్ న్యూస్:** 2026వ సంవత్సరం అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ను ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోసు సుబ్బారావు ఆవిష్కరించారు.ఆదివారం గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం నాయకులు నిర్వహించిన కార్యక్రమంలో సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని గూడూరు నియోజకవర్గ క్యాలెండర్ ఆవిష్కరించినట్లు తెలిపారు.ఏటా సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించి,పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంఘం నాయకులు కందాటి రామిశెట్టి తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటకృష్ణయ్య,శ్రీమతి మంజులమ్మ, వెంకటేశ్వర ప్రసాద్, శివకుమార్,ఆదినారాయణ వెంకటేశ్వరరావు, బాలసుబ్రమణ్యం, కిరణ్, నితిన్ సాయి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దేశమ్మగుంట గిరిజన కాలనీ వాసులకు అట్ల క్రిష్ణారావు ఆర్థిక సాయం

– రూ.15000 విలువచేసే నిత్యవసర సరుకులు పంపిణీ

**నాయుడుపేట,మేజర్ న్యూస్ :**



పట్టణంలోని తుమ్మూరు సమీపంలో ఉన్న దేశమ్మగుంట గిరిజన కాలనీవాసులకు జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణానికి చెందిన వి ఆర్ టూ గెధర్ సంస్థ తరఫున కాలనీలోని ఐదు మంది గిరిజనులకు 15000 విలువచేసే నిత్యవసర సరుకులు అందజేశారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్ల కృష్ణారావు మాట్లాడుతూ కాలనీవాసుల కొండగా ఉంటానని సాయం చేస్తానని భరోసా ఇచ్చారు. అలాగే ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయించేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. మీకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన అండగా ఉంటానని పిల్లలను చదివించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు సుబ్బు, అయ్యప్ప, హెూల్డర్, రోహిణి ,రమా, సుజాత , తదితరులు పాల్గొన్నారు.



# తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధిస్తాం..

**–అప్పటివరకు విశ్రమించం**
**–కుప్పాల గిరిధర్ కుమార్ స్పష్టీకరణ**



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** ఎప్పటికైనా తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్‌ను సాధిస్తామని,ఆ నమ్మకం తమకుందని,అప్పటివరకు విశ్రమించమని తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన కమిటీ కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ స్పష్టం చేశారు.ఈ మేరకు తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ప్రకటించాలని కోరుతూ ఆదివారం స్థానిక వెస్ట్ రైల్వే స్టేషన్ (తారకరామా స్టేడియం) నుండి ఈస్ట్ రైల్వే స్టేషన్ వరకు బైక్, ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ ముందు ఏర్పాటుచేసిన బహిరంగ సమావేశంలో గిరిధర్ కుమార్ మాట్లాడుతూ తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ గా ప్రకటించాలని గత 30 ఏళ్లుగా నాయకులకు అధికారులకు విన్నపాలు ఇవ్వడం, మీడియా ద్వారా విన్నవించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నంను రైల్వేజోన్‌గా ప్రకటించారు. రైల్వేల పరంగా రాయలసీమ ప్రాంతానికి అన్యాయం జరుగుతూనే ఉందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జోన్ అలాగే డివిజన్,కోస్తా ప్రాంతానికి విజయవాడ,గుంటూరు డివిజన్లు ఉన్నాయి.అయితే రాయలసీమ ప్రాంతానికి ఒకే ఒక డివిజన్ గుంతకల్ ఉంది.కాబట్టి తిరుపతి ప్రాంత వాసులకు కూడా రైల్వే డివిజన్ అవసరం ఎంతైనా ఉందన్నారు. తాజాగా పార్లమెంట్ సమావేశాలందు కమిటీ సభ్యులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి వారికి డివిజన్ ఆవశ్యకత గురించి విన్నవించడం జరిగిందన్నారు.పార్లమెంట్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు,ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవ రాయలు,కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడులతో కలిసి వెళ్లి కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ ను కలిసి వినతి పత్రం ఇచ్చామన్నారు.ఇందులో భాగంగానే నేడు 500 ఆటోలు,500 టు వీలర్ లతో యువత,స్థానికులు,విద్యార్థులు, కార్మికులు,ఆటో యూనియన్ నాయకులు ఈ ర్యాలీలో పాల్గొనడం జరిగిందన్నారు.త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్రాంతికి నారావారిపల్లికి రానున్నారు.ఆయన కలిసి రైల్వే డివిజన్ ఏర్పాటు కోసం వినతి పత్రం ఇవ్వాలని కమిటీ ఆలోచిస్తోందన్నారు. రైల్వే డివిజన్ సాధించేవరకు తమ శాంతియుత నిరసన కార్యక్రమం ఆపమన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎం.వేణుగోపాల్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.వి.చౌదరి,సూరినేని బుజ్జిబాబు నాయుడు, కళాధర్, కృష్ణమూర్తి,శేషగిరిరావు,యు.ప్రసాద్ రావు, సి.కృష్ణయ్య, మునీశ్వర్ రెడ్డి టీవీ.రావు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు వృధా...గ్రామస్తులకు తప్పని వ్యథ

**– తాగునీటి కోసం గ్రామస్తుల ఇక్కట్లు**
**– పట్టించుకోని పంచాయతీ అధికారులు**

**పెనుమూరు, మేజర్ న్యూస్:** నీటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలంటూ ప్రభుత్వం సూచిస్తుంది. కానీ క్షేత్రస్థాయిలో మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. మండలంలోని తాటి మాకుల పల్లి పంచాయతీ ఎర్రమట్టి పల్లి గ్రామంలో గత వారం రోజులుగా త్రాగునీటి పైప్లైన్ గేట్ వాల్ విరిగి పోవడంతో ప్రతి రోజు త్రాగునీరు వృధా అవుతుంది. ఎర్రమట్టి పల్లి గ్రామంలో సుమారు 40 కుటుంబాలు పైగా జీవన సాగిస్తున్నామని త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ విషయమై గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోని నాధుడు కరువయ్యారని గ్రామస్తులు వాపోతున్నారు. త్రాగునీటి కోసం గ్రామస్తులు ఇక్కట్లు పడుతూ గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాల వద్ద నుంచి నీరు తెచ్చుకునే దుస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఇకనైనా పంచాయతీ అధికారులు స్పందించి వృధా నీటిని కట్టడమే కాకుండా గేట్ వాల్వ మరమ్మత్తు పనులు చేపట్టి గ్రామానికి త్రాగునీటి సరఫరా అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్‌గా చిర్రి హరికృష్ణ



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేవీబీపురం మండలం అంజూరు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్న చిర్రి హరికృష్ణ, రాష్ట్రో ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర కౌన్సిలర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలల్లో ఆయనను ఈ పదవికి ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అంజూరు ఉన్నత పాఠశాలలో నిబద్ధత గల ఉపాధ్యాయుడిగా గుర్తింపు పొందిన హరికృష్ణ, గత కొంతకాలంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, ఎస్టీయూ సంఘం బలోపేతం కోసం చురుగ్గా పనిచేస్తున్నారు. ఆయన పనితీరును గుర్తించిన ఉపాధ్యాయ లోకం, ఆయనను రాష్ట్ర స్థాయి ప్రతినిధిగా (స్టేట్ కౌన్సిలర్) ఎన్నుకుంది. రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నికైన సందర్భంగా హరికృష్ణకు మండల విద్యాశాఖ అధికారులు, తోటి ఉపాధ్యాయులు, ఎస్టీయూ నాయకులు అభినందనలు తెలిపారు. హరికృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో ఉపాధ్యాయుల సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.

# బీఎస్పీ పెద్దపంజాణి మండల నూతన కమిటీ



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ శివాడి గోవిందు, జిల్లా అధ్యక్షులు పి, సురేంద్ర బాబు ముఖ్య అతిథులుగా, నియోజకవర్గ ఇన్చార్జి జల్లి అమర నారాయణ అధ్యక్షతన బి.ఎస్.పి పెద్దపంజాణి మండల కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మండల ఇన్చార్జి-1గా జి. రమణ, ఇన్చార్జి-2గా ఎస్.నాగరాజు, అధ్యక్షులుగా ఎం. ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా ఎస్.కుమార్ ప్రధాన కార్యదర్శి గా ఓ.కన్నయ్య ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ మండల కమిటీలో బాధ్యతలు స్వీకరించినవారు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. జన కళ్యాణ్ దివస్ సందర్భంగా పలమనేరు నియోజకవర్గానికి పార్టీ నిర్దేశించిన టార్గెట్ ను సమీకరించడం లో అందరూ సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రేణు, మణి, సుబ్రహ్మణ్యం, రెడ్డప్ప, పాపన్న తదితరులు పాల్గొన్నారు.

# ఏకాదశి మహెూత్సవానికి ఆహ్వానం

**చిల్లకూరు, మేజర్ న్యూస్:**



తమ్మినపట్నం గ్రామంలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి దేవస్థానంలో 30వ తేది మంగళవారం వైకుంఠ ఏకాదశి మహెూత్సవానికి గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు డాక్టర్ పాసిం సునీల్ కుమార్ ని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో దేవస్థాన ఛైర్మన్ కోట సతీష్ యాదవ్, ఆలయ కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ, ధర్మకర్తలు భక్తాని రామయ్య, కొప్పాల సుబ్రహ్మణ్యం, బిల్లు చెంచురామయ్య, శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాస్ రావు, అబ్దుల్ రహీమ్, వాటంబేటి శివకుమార్, చిరంజీవి, నరసింహులు తధితరులు పాల్గొనారు.


# టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడుకు శుభాకాంక్షలు తెలిపిన ఎం.విజయమ్మ



**బైరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా నియమితులైన రామచంద్ర నాయుడుకు బైరెడ్డిపల్లి మండలం, గడ్డూరు గ్రామానికి చెందిన బెంగళూరు అన్నపూర్ణ ట్రస్ట్ అధినేత, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఉపాధ్యక్షురాలు ఎం. విజయ ఆదివారం వీకోటలో గల రామచంద్ర నాయుడు గారి నివాసానికి వెళ్లి ఆయనకు ఆయన సతీమణి ఇందిరాలకు కండువా కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎం.విజయ మాట్లాడుతూ "మా అన్న యం.జి రామచంద్ర నాయుడుని చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుగా ఎంపిక కావడం చాలా ఆనందకరం ఉంది. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న మా అన్న రామచంద్ర నాయుడు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. రామచంద్ర నాయుడు స్పందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన ఎం.విజయకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం స్థానిక నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.

## టీటీడీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా రామచంద్ర యాదవ్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** టీటీడీ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శిగా వెంకట రామచంద్ర యాదవ్‌ను శనివారం పెన్షనర్స్ భవనంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రామచంద్ర



యాదవ్ టీటీడీలో ఉద్యోగిగా పనిచేసే సమయంలో కూడా ఉద్యోగ సంఘ నేతగా టిటిడి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని సేవలందించారు. పదవీ విరమణ అనంతరం రామచంద్ర యాదవ్‌ను పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు ఆయన సేవలను అవసరమని గుర్తించిన వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యదర్శిగా ఎన్నికైన రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ తనను ఎన్నుకున్నందుకు అసోసియేషన్ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. పెన్షనర్ల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చొరవ చూపడం నా వంతుగా సేవలందిస్తానని హామీ ఇచ్చారు. రామచంద్ర యాదవ్ నాయకత్వంలో అసోసియేషన్ మరింత బలో పేతమై పెన్షనర్లకు ఆత్మవిశ్వాసం కలిగించడం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయడం వంటివి మీ నాయకత్వంలో ముందుకు సాగాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ఆకాంక్షించారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నేడు జిల్లా కలెక్టరేట్ లో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ అన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు కూడా వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



## మొక్కలు నాటి పర్యావరణం కాపాడదాం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ కాపాడాలని పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 అధికారి డాక్టర్ బి విశాలి అన్నారు. ఈ మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పాతకాల్వ గ్రామంలో ఆదివారం పర్యావరణ సమతుల్యతను కాపాడటానికి పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించటానికి మొక్కలు నాటారు. మొదటి మొక్కను ఉపసర్పంచ్ ఎస్ ప్రకాష్ రెడ్డి, గ్రామ పెద్ద ఈ మోహన్ రెడ్డి నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని పర్యావరణ కాపాడాలంటూ ర్యాలీగా ప్రజలకు చైతన్యం కల్పించారు. ఇందులో డా.ఎం.శివ పార్వతి, వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.







## పదిమంది ఉంటే ఈఎస్ఐసి తప్పనిసరి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దుకాణాలు, వాణిజ్య సంస్థలు, రెస్టారెంట్లు, లాడ్జీలు, హోటళ్లు, ఫ్యాక్టరీలు, పాఠశాలలు, కళాశాలలు మొదలైన వాటిలో 10 మంది లేదా అంతకంటే ఎక్కువ కార్మికులు పనిచేస్తున్నట్లయితే ఆ సంస్థలు తప్పనిసరిగా కార్మికరాజ్య బీమాసంస్థ ఈఎస్ఐసీ పరిధిలోకి వస్తాయని ఈఎస్ఐసి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.మధుసూధన్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం తిరుపతిలోని జీవకోన విశ్వం హై స్కూల్లో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని మాట్లాడారు. అర్హత కలిగిన దుకాణాలు, స్థాపనలు వెంటనే శ్రమ సువిధ, ఈఎస్ఐసి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్పీఆర్ఈ పథకం ద్వారా అర్హత కలిగిన సంస్థలు ఈనెల 31వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకుంటే, గత కాలానికి సంబంధించిన బకాయిలు, పరిశీలనలు, జరిమానాలు లేకుండా రిజిస్ట్రేషన్ అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా బీమా చేయబడిన కార్మికుల, వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్య సేవలు, ప్రమాద బీమా, వికలాంగ భద్రత, ప్రసూతి ప్రయోజనాలు సహా పలు సామాజిక సంక్షేమ పథకాల లబ్ధి పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక భద్రతాధికారి ఎల్ వేణుగోపాల్, ఈ ఎస్ఐసి తిరుపతి బ్రాంచ్ మేనేజర్ సి నాగమణి, అప్పుస్మా రాయలసీమ జోన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్ విశ్వనాథ రెడ్డి, అప్పుస్మా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థి నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కూటమి సర్కార్ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులు తక్షణం ఎత్తివేయాలని పీడీఎస్‌య్యరీ జిల్లా కార్యదర్శి లోకేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతిలోని పీడీఎస్ఈయూ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ దారుణంగా తయారైందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఆర్జేడీగా శామ్యూల్ నియమితులైనప్పటి నుంచి విద్యా వ్యవస్థ పూర్తిగా సర్వనాశనమైందని, ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం, ప్రభుత్వ ఉపాధ్యాయులు బదిలీ విషయంలో లంచం లేనిదే మంచం దిగను అన్నట్టుగా వ్యవహరించడం సిగ్గుచేటని మండిపడ్డారు. వెంటనే ఈ విషయంపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించి ఆయనపై చర్యలు తీసుకుని, విద్యార్థి సంఘ నాయకులపై పెట్టినటువంటి అక్రమ కేసులను తొలగించాలని లేని పక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి పీడీఎస్యూ పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ నాయకులు. ఇమ్రాన్, పునీత్, రామ్, నాయుడు, ఆదిత్య, అభిషేక్, అజయ్ సాయి, మహేష్ పాల్గొన్నారు.



## అలరించిన సమ్మేళనం

### వికసితలో విజ్ఞాన భారత్ ఎంత ఉపయోగం
### పలువురు వక్తలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత వర్సిటీలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనం అలరిస్తోంది. మూడవ రోజు ఆదివారం వికసిత భారత్ కోసం సెమీకండక్టర్స్ అండ్ ఫాబ్ అనే ప్రత్యేక చర్చా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రూర్కెలా ఐఐటీ ఆచార్యులు ప్రొఫెసర్ బులుసు ఆనంద్, భువనేశ్వర్ ఐఐటీ ప్రొఫెసర్ శ్రీపద్,



ప్రొఫెసర్ రోహిత్ శర్మ, రోపార్, కన్నన్నారాయణన్ పాల్గొన్నారు. వికసిత భారత్ సాధనలో విజ్ఞాన భారత్ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. వికసిత భారత్ కోసం క్వాంటం కంప్యూటింగ్ అండ్ అప్లికేషన్స్ అనే ప్రత్యేక చర్చా సదస్సుకు అమృత విశ్వవిద్యా పీఠానికి చెందిన ఆచార్యులు డాక్టర్ మృత్యుంజయ్ గుహ మజుందర్, ప్రొఫెసర్ ఆర్ముగమ్, డాక్టర్ హేమావతి నందన్, హెచ్ఎన్ఆ యూని వర్శిటీ, డాక్టర్ దేశ్ ముఖ్ పాల్గొని ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ ప్రాదాన్యతపై చర్చించారు.








### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రాచీన భారతీయ వారసత్వ సంపద గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసి సాంస్కృతిక, పరిశోధన, అధ్యయన అంశాలపై జరిగిన ప్రత్యేక పోటీకి దేశంలోని పలు రాష్ట్రాల నుండి 240 ఎంట్రీలు రాగా, వాటిలో 40 ఎంట్రీలు ఎంపిక అయ్యాయి. ఈ రోజు జరిగిన పోటీలో మొత్తం 26 మంది విద్యార్థులు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఒడిషా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలైన రాష్ట్రాలనుండి వచ్చి ప్రత్యక్షంగా పోటీలో పాల్గొన్నారు. భారతీయ సాంస్కృతిక వైజ్ఞానిక వైభవం, చారిత్రక ప్రదేశాలు, కట్టడాలు, ఆలయాలు, ప్రకృతి పక్షులు ఇటువంటి ఎన్నో అంశాలని పోస్టర్స్ మాధ్యమంలో, రీల్స్ మాధ్యమంలో విద్యార్థులు ప్రదర్శించి న్యాయనిర్ణేతలు అడిగిన ప్రశ్నలకు సమాదానాలు ఇచ్చారు.

# నేడు జిల్లా కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్



ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చు న్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నేడు తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్‌ను వాట్సప్‌లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్‌కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విశ్వచందన్ రెడ్డికి మంత్రి అభినందన

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో భాగంగా నిర్వహించిన పోటీలలో విశ్వం విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ విద్యా సేవ రంగంలో విశేష సేవలు అందిస్తున్న విశ్వం ఎడ్యుకేషనల్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డిని అభినందించి ప్రశంసా పత్రం మొమెంటోను అందజేశారు.




# ఆకలి చదువులు...అధికారులకు పట్టవా...!

(మొదటిపేజీ తరువాయి)

**నీరసంతో ఇంటిముఖం పడుతున్న విద్యార్థులు**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న సుమారు 22 వేల మంది విద్యార్థులు ఆకలితో అలమటిస్తూ చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. వందరోజుల ప్రణాళికలో భాగంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు పాఠశాలకు ఉదయం 8గంటలకు చేరుకోవాల్సి ఉంది. అలాగే సాయంత్రం ఆరు గంటల వరకు పాఠశాల్లోనే ప్రత్యేక తరగతులకు హాజరుకావాల్సి ఉంది. ఇందులో భాగంగా ఉదయం ఇళ్లలో అల్పాహారంతో పాఠశాలలకు బయలు దేరిన విద్యార్థులు మధ్యాహ్నం పాఠశాలల్లో భుజించే ఆహారమే దిక్కు. దీంతో సాయంత్రం 7గంటలకు ఇంటికి చేరేవరకు కనీసం మంచినీళ్లు తప్ప ఎటువంటి ఆహారం ఉండదు. కాళీ కడుపుతోనే చదువులు కొనసాగించాల్సి ఉంటోంది. దీంతో చాలా మంది విద్యార్థులు నీరసానికి గురై తల్లిదండ్రులను సమాచారం అందించి మధ్యలోనే ఇంటి ముఖం పట్టాల్సిన పరిస్థితి నెలకొంది.

**అధికారులు పట్టించుకోరా...** పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ తరగతులు నిర్వహిస్తున్న అధికారులు కనీసం సాయంత్రం సమయంలో పిల్లలకు స్నాక్స్ అందించాలని విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నాయి. గతంలో ఎన్‌ఓలు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యా సంఘాలు స్వతహాగా తమ ఖర్చులతో పదవ తరగతి స్పెషల్ తరగతులకు హాజరవుతున్న విద్యార్థులకు స్నాక్స్ అందించి వారి ఆకలి తీర్చారన్నారు. ప్రస్తుతం ఆ మేరకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. ఎంతో మంది ఆరోగ్యం సరిలేని విద్యార్థులు, శారీరక రుగ్మలతో బాధపడుతున్న విద్యార్థులకు నీరసించిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి కనీసం పాలు, బిస్కెట్స్ వంటి స్నాక్స్ విద్యార్థులకు అవసరం ఉందన్నారు.

**విద్యార్థులను ఆదుకోవాల్సింది స్పాన్సర్లే**

ప్రభుత్వం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ఫలితాలను మెరుగుపరిచేందుకు చేపట్టిన వంద రోజుల ప్రణాళికలో విద్యార్థులకు ఎటువంటి స్నాక్స ఇవ్వడం లేదని ఉపాధ్యాయులు వాపోతున్నారు. పలు పాఠశాలల్లో శక్తి హీనులగా ఉన్న విద్యార్థులు నీరిసించిపోతున్నారని అలాంటి విద్యార్థులను తల్లిదండ్రులకు సమాచారం అందించి ఇంటికి పంపుతున్నామని తెలిపారు. స్పాన్సర్లు, ఎన్జీఓలు ముందుకు వస్తే విద్యార్థులకు సాయంత్రం వేళల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతుల సమయంలో వారి ఆకలిని తీర్చవచ్చని పలువురు ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. అధికారులు సైతం విద్యార్థుల పరిస్థితిని అర్థం చేసుకుని ఉన్నతాధికారులకు సమాచారం అందించి తగిన ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

**స్పాన్సర్లు ముందుకు వస్తే ఆహ్వానిస్తాం**

**కేవీఎం కుమార్, డీఈఓ**



ప్రభుత్వం నుంచి ఇప్పటివరకు ఎటువంటి సదుపాయాలు కల్పించడం లేదని, చిక్కీలు అందజేనస్తున్న, స్పాన్సర్లు ముందుకొస్తే పదో తరగతి విద్యార్థులకు స్నాక్స్ అంద జేస్తాం, ఆ ప్రయంత్నంలో ఇప్పటికే ఎన్జీఓలను ప్రముఖ స్పాన్సర్లను ఆహ్వా నిస్తున్నాం.

# పోడి జేనులో జల్లికట్టు జోష్..



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగలను పురస్కరించుకుని గ్రామాల్లో జల్లికట్టును నిర్వహించేవారు. కానీ వెదురుకుప్పం మండలం లో సంక్రాంతి ముందుగానే వచ్చిందని పొడిచేనులో ఆదివారం జరిగిన జల్లికట్టు ద్వారా నిరూపితమైంది. వివరాలు ఇలా... వెదురుకుప్పం మండలం పోడుజేను గ్రామంలో ఆదివారం జల్లికట్టు వైభవంగా జరిగి యువకుల్లో జోష్‌ను నింపింది. జల్లికట్టులో పాల్గొనడానికి పలు ప్రాంతాల నుండి కోడెగిత్తలను పొడిజేను గ్రామానికి వాహనాల ద్వారా తరలించారు. కోడే గిత్తల కొమ్ములకు రంగులు పూసి అందంగా అలంకరించారు. కొమ్ములకు వివిధ రకాల ఆకృతులతో కూడిన చెక్క పట్టీలను కట్టారు. కొన్ని కోడెగిత్తలకు బహుమతులను ప్రకటించారు. గ్రామం మధ్యలో అల్లెను ఏర్పాటు చేశారు. అల్లెకు ఇరువైపులా యువకులు బారులు తీరారు. అల్లే నుండి పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ కోడెగిత్తలను జనంపైకి వదిలారు. జనాన్ని చూసి కోడెగిత్తలు కాలు రూవ్వి జనంపైకి పరుగులు తీసాయి. కోడెగిత్తలను నిలువరించడానికి యువకులు పడరాని పాట్లు పడ్డారు. కోడే గిత్తలను నిలువరించే ప్రయత్నంలో కొంతమంది కిందపడి గాయపడ్డారు. కొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్కకుండా పరుగులు తీసాయి. మరికొన్ని కోడెగిత్తలు యువకుల చేతికి చిక్కి బిక్కుమన్నాయి. బహుమతులను దక్కించుకున్న యువకులు కేరింతలు కొడుతూ వెనుతిరి గారు. జల్లికట్టును వీక్షించడానికి తిరుపతి, రామచంద్రాపురం, కార్వేటి నగరం, చంద్రగిరి, శ్రీరంగరాజుపురం, పెనుమూరు మండలాల నుండి జనం తరలి వచ్చారు. దీంతో పోడిజెను గ్రామం జన సందడిగా మారింది. జల్లికట్టును వీక్షించడానికి కొంతమంది చెట్లను, మిద్దెలను ఆశ్రయించాల్సి వచ్చింది.







# జేపసీ ఆధ్వర్యంలో కాగడాలతో ర్యాలీ

**కోట, మేజర్‌న్యూస్:** గూడూరు నెల్లూరు జిల్లాలో కలుపుతామని ప్రభుత్వం



నిర్ణయం తీసుకోవడంతో వర్షం వ్యక్తం చేస్తూ కాగడాలతో ర్యాలీ నిర్వహించారు. జేఏసీ ఆధ్వర్యంలో గూడూరును జిల్లా చేసుకుందాం లేకపోతే నెల్లూరు జిల్లాలో కలపాలని ఉద్యమం చేపట్టిన పెద్దలు, అధికారులు, ప్రజల మద్దత్తుతో, అన్ని కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ఆటో యూనియన్‌లు, విద్యార్థి సంఘాలు, విద్యా సంస్థలు, వ్యాపారాలు, బ్యాంకు సంఘాలు, కుల, మత, జాతి అనే బేధాలు లేకుండా అందరూ సమిష్టిగా చేసిన ఉద్యమానికి గూడూరును నెల్లూరు జిల్లాలో కలిపేందుకు ప్రభుత్వం అంగీకారం తెలుపడంజరిగింది.అధికారికంగా వెలువడే వరకు జేఏసీ ఆధ్వర్యంలో పోరాటం సాగుతుందని జిఎస్.నాయకులు తెలిపారు.అందులో భాగంగా కోటలోని గోపాల్ రెడ్డి విగ్రహం నుండి గాంధీ బొమ్మ వరకు కాగడాలతో ర్యాలీ జేపసీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ ర్యాలీలో వ్యాపారులు, ఆటో యూనియన్, టీడీపీ నాయుకులు, కార్యకర్తలు, సిపిఐ, సీపీఎం, బిఎస్పీ, కాంగ్రెస్, జనసేన, బిజెపి, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, యువత, పురోహిత సంఘాలు, కుల సంఘాలు,విద్యా సంస్థలు, విద్యార్థి సంఘాల వారందరూ పాల్గొని విజయవంతం చేశారు.




## సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ నేతలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం సూర్యా దినపత్రిక 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆంధ్రప్రదేశ్ బిజెపి నేత కోలా ఆనంద్, శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదర్ రెడ్డి లు ఆదివారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజా సమస్యలు ప్రచురించి పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ నేతలు, బిజెపి నేతలు పాల్గొన్నారు.

## అయోధ్య రామాలయం దేశ ప్రజల్లో ఉత్సాహాన్ని నింపింది

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** భారతదేశపు ప్రజలకంతో ప్రీతి పాత్రులైన అయోధ్య రామాలయం నిర్మాణం దేశ ప్రజలు ఉత్సాహాన్ని నింపిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఆదివారం మండలంలోని తెల్ల గుండ్లపల్లి లో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ప్రజలు వీక్షించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో దేశ ప్రధానమంత్రి భారతదేశపు ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. భారత దేశంఅనేక రంగాల్లో ముందడుగు వేస్తోందని, పర్యావరణ పరిరక్షణకు అనేక చట్టాలను రూపొందించడం జరిగిందన్నారు. ఈ ఏడాది భారతదేశప్రజల కెంతో ప్రీతిపాత్రు లైన అయోధ్య రామాలయం నందు ధ్వ జారోహణ కార్యక్రమం నిర్వహించడం మనకెంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని ప్రధానమంత్రి అన్నారు. కార్యక్రమంలో పాముల శేషాద్రి కుమార్ తో పాటు భాస్కర్, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## భగత్‌సింగ్ కాలనీలో కార్డెన్‌సర్చ్

**- రెండు బైక్‌లు 10 లీటర్ల సారా సీజ్- వ్యక్తి అరెస్ట్**

**పుంగనూరు, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిఐ సుబ్బరాయుడు తన సిబ్బందితో కలిపి ఆదివారం భగత్‌సింగ్ కాలనీలోకార్డెన్‌సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సోదాలు జరిపారు. అనుమానితులను ప్రశ్నించారు, రికార్డులు లేని రెండు ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. అలాగే రవి అనే వ్యక్తి వద్ద నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని అతను అరెస్ట్ చేశారు. సీఐ మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కొత్త వ్యక్తులు ఎవరైన వచ్చిన తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కాలనీ ప్రజలను కోరారు.



## 2026 సంవత్సరం నూతన క్యాలెండర్లు ఆవిష్కరణ

**నగరి, మేజర్ న్యూస్:** నగరి మున్సిపాలిటీ నగరి పట్టణములో ఉన్న ఓం శక్తి ఆలయం నందు నూతన సంవత్సర క్యాలెండర్లు ఆవిష్కరణ గావించి ఇరుముడి ధరించు ఓం శక్తి భక్తులందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ ఏడిఈ ప్రభాకర్ రావు ,ఏ ఈ బాలచందర్, జేఈ ఉమాపతి, సహకరించిన అడ్వర్టైజ్మెంట్ దాత లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి నూతన క్యాలండర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు అమ్మవారి సేవకులు, ఓం శక్తి భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలసిన జిల్లా ఉపాధ్యక్షురాలు మంజులమ్మ

పలమనేరు, మేజర్ న్యూస్: చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షురాలుగా ఎంపికైన పి.మంజులమ్మ ఆదివారం పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీకి తాను అందించిన సేవలను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షురాలు పదవిని కట్టబెట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఆమె ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో జిల్లా పదవి కట్టబెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు , స్థానిక ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేస్తానని అందరిని సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో పలమనేరు మండల నాయకులు నాగరాజు రెడ్డి, సెల్వ రాజు, స్వతంత్ర బాబు, జగదీష్, వినోద్, నరేష్ రెడ్డి, భాస్కర్, మణి, ఆనందబాబు, రెడ్డప్ప తదితరులున్నారు.



## నడకదారి భక్తుల కోసం ఏడో మైలు వద్ద ప్రాథమిక చికిత్స కేంద్రం ప్రారంభం

**తిరుమల, మేజర్ న్యూస్:** అలిపిరి మెట్ల మార్గంలో భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో పెట్టుకుని తిరుమల నుండి తిరుపతికి వెళ్లే దిగువ ఘాట్ రోడ్డులోని ఏడో మైలు వద్ద ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరిలతో కలిసి ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ నడకదారి భక్తుల సౌకర్యార్థం ఏడో మైలు వద్ద ప్రాథమిక చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. అత్యావసర పరిస్థితిలో భక్తులు ఈ కేంద్రం వద్ద వైద్య సేవలను వినియోగించుకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు. ఇప్పటికే శ్రీవారి మెట్టు మార్గంలో కూడా ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ తిరుమలలో వైద్య సౌకర్యాలను విస్తృతం చేయడంలో భాగంగా అలిపిరి నడకమార్గంలో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ప్రాథమిక చికిత్స కేంద్రం భక్తులకు చాలా సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. ఈ మార్గం ద్వారా ప్రతిరోజూ 20వేల నుండి 30వేల మంది భక్తులు నడుచుకుంటూ వస్తారని తెలిపారు. వారి సౌకర్యార్థం ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఈ కేంద్రంలో వైద్య సహాయం పొందవచ్చని అన్నారు. ముఖ్యంగా దిగువ ఘాట్ రోడ్డులో ఆనుకుని ఈ ప్రాథమిక చికిత్స కేంద్రం అందుబాటులో ఉండటంతో వాహనదారులు కూడా సులభంగా వైద్య సేవలు పొందవచ్చని చెప్పారు. భక్తులు ఈ కేంద్రం వద్ద వైద్య సేవలను వినియోగించుకుని సౌకర్యాలపై సలహాలు, సూచనలు అందించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, టీటీడీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.కుసుమ కుమారి, సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కుసుమ కుమారి, వీజీవో రామ్ కుమార్, అశ్వినీ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## కులాంతర వివాహ రక్షణ చట్టాన్ని తీసుకురండి

**-అప్పుడే పరువు హత్యలు కొంతైనా ఆగుతాయి**

**-కేంద్రానికి న్యాయవాది విజయ్ కిరణ్ విజ్ఞప్తి..**

**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** సమాజంలో కుల,పరువు హత్యలు నివారించడానికి కేంద్ర ప్రభుత్వం తక్షణం స్పందించి "కులాంతర వివాహ రక్షణ"చట్టాన్ని తీసుకురావాలని తిరుపతికి చెందిన న్యాయవాది కె.విజయ్ కిరణ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడు నెలల క్రితం తిరుపతి జిల్లా,కెవిబి.పురం మండలం,కళత్తూరు గ్రామంలో జరిగిన సంఘటన గురించి ప్రస్తావించారు.ఆ గ్రామంలో దళితుడైన మోహన్ కుమారుడు కిషోర్ (21 సంవత్సరాలు) అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణానికి చెందిన అమ్మాయి (17 సంవత్సరాలు) ఒకరినొకరు ఇష్టపడ్డారు. మైనార్టీ తీరాక వివాహం చేసుకోవాలని అనుకున్న సమయంలో, విషయం తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు బలవంతంగా బాల్య వివాహం చేయాలని ప్రయత్నించడం జరిగిందన్నారు.దీంతో ఆ బాలిక కేవీబి.పురం పోలీసులను సంప్రదించి విషయం చెప్పగా..బాలిక తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చి పోలీసులు పంపేశారన్నారు. అప్పటినుంచి ఈరోజు వరకు ఆ బాలిక కనపడలేదు. ఆమె బ్రతికి ఉందా లేదా అనే అనుమానం కలుగుతోందన్నారు. ఆమె ప్రేమించిన కిషోర్ ఆగస్టు 11వ తేదీన కళత్తూరు గ్రామ శివారులో కరెంటు వైర్ కు వేలాడుతూ కనిపించాడు. అది అగ్రకులస్తులు చేసిన హత్య లేక ఆత్మహత్యా అనేది ఇప్పటివరకు నిర్ధారణ కాలేదు. చట్ట ప్రకారం పోలీసులు అనుమానాస్పద మృతి కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం, పోస్ట్ మార్టం నిర్వహించడం లాంటివి చేయలేదు. అగ్రకులస్తుల ఒత్తిడి,బెదిరింపుల కారణంగా కిషోర్ కుటుంబ సభ్యులు గుట్టుచప్పుడు కాకుండా అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయంపై తాను నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లగా,సంఘటనపై పూర్తిస్థాయి విచారణ చేయాలని తిరుపతి జిల్లా ఎస్పీని కమిషన్ ఆదేశించడం జరిగిందన్నారు. కిషోర్ అనుమానాస్పద మృతిపై "స్పెషల్ ఇన్వెస్టిగేటివ్ టీం" ద్వారా కానీ, జుడిషరీ ఎంక్వయిరీ కానీ చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఎస్‌టియు జిల్లా కార్యవర్గం ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్ టి యు రాష్ట్రసంఘ ఆదేశాలమేరకు జిల్లా నుతన కార్యవర్గన్ని బైరాగి పట్టెడలోని ఎస్ టి యు భవన్‌లో శనివారం ఆ సంఘ జిల్లా మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు, జగన్నాథం ప్రకటించారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా సి.వాసు (తిరుపతి రూరల్), అధ్యక్షులు గా వి.సుధాకర్ యాదవ్ (తొట్టంబేడు), ప్రధాన కార్యదర్శిగా మునికృష్ణ నాయుడు (తిరుపతి అర్బన్), ట్రెజరర్ గా కార్యదర్శి దేవేంద్ర యాదవ్(నాగలాపురం), జిల్లా మహిళా కన్వీనర్ ద్రాక్షాయని (తిరుపతి అర్బన్), అసోసియేటివ్ అధ్యక్షులుగా మురళీకృష్ణ, రుక్మాంగధ, రత్నయ్య, చంగయ్య, జయ చంద్ర, శ్రీనివాసులు, ఉపాధ్యక్షులుగా కొత్తకోట ప్రవీణ్, గోవర్ధన్, కృష్ణయ్య, రాజు రామచంద్ర, శివకుమార్, మల్లేశ్వర్, అమర్నాథ్ రెడ్డి, శ్రీనివాసులు, అదనపు ప్రధాన కార్యదర్శులుగా గుమ్మడి మురళి, బి.వెంకటేష్, కోటేశ్వర రావు, సురేష్, మధుసూదన్ రాజు, కార్యదర్శులుగా దేవరాజులు, ధన కిషోర్, చిన్నయ్య, డి.గౌరీ, నరసింహులు, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, కృష్ణమూర్తి, విజయ భాస్కర్, కె. గౌరీ, ఆర్థిక కమిటీ సభ్యులుగా ఝాన్సీ, మోతిలాల్, వాసు, వెంకటరత్నం, ఉపాధ్యాయ వాణి కన్వీనర్ గా వినోద్ కుమార్ తిరుపతి అర్బన్, సిపిఎస్ కన్వీనర్ గా సూర్య ప్రకాష్, మైనార్టీ కన్వీనర్ గా ఎంఎస్ మేరీ, రాష్ట్ర కౌన్సిలర్లుగా గాజుల నాగేశ్వరరావు, రామాంజనేయులు, రేణుకాదేవి, శ్రీనివాసులు తాళ్లూరి, రమేష్ బాబు, వెంకటరమణ, శ్రీనివాసరాజు, హరికృష్ణ, వాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీస్‌గా వెంకటా చలపతి, శేఖర్, లక్ష్మీ దీపక్, మల్లికార్జున్, లక్ష్మయ్య, స్టాలిన్, శ్రీహరి శారదమ్మ,రమణయ్య, శ్యామ్ తదితర కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. వీరందరూ రెండేళ్ల పాటు ఆయా పదవులలో కొనసాగున్నారు.

## చదువుతో పాటు క్రీడలు అవసరం క్రీడాకారుల అభివృద్ధికి సహకరిస్తా

**- ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిద్దాం : ఎమ్మెల్యే అమర్**

**పలమనేరు, మేజర్ న్యూస్:** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. పలమనేరు బాయ్స్ ఆఫ్ బాలు క్రికెట్ అకాడమీ నిర్వాహకులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు ఆదివారం ఎమ్మెల్యేను కలిసి సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. చాలా కాలంగా డిగ్రీ కళాశాల ఆవరణలోని మైదానంలో క్రికెట్ ప్రాక్టీస్ చేస్తుండడం జరుగుతోంది. అయితే ఇటీవల ఆ ప్రాంతంలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు వసతి గృహాలను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయాన్ని చాలామంది వ్యతిరేకించారు. ఇప్పటికే డిగ్రీ కళాశాల మైదానం చాలా చిన్నదిగా మారిపోయిందని ఇక వసతి గృహాలు ఏర్పాటు చేస్తే క్రీడాకారులకు స్థలమే లేకుండా పోతుందని గతంలో ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవచూపి వసతి గృహాలకు ఇతర ప్రాంతంలో స్థలాలను కేటాయించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఎమ్మెల్యేను అభినందిస్తూ క్రికెట్ అకాడమీ నిర్వాహకులు ఆయనను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు కొన్ని వసతులు కల్పించాలని అకడమీ నిర్వాహకులు బాలాజీ కోరారు. దీనిపై వెంటనే స్పందిస్తూ బీసీసీఐ ను పర్యవేక్షించే ఎంపీ కేశినేని చిన్నితో ఫోన్లో సంప్రదించి తమ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కోరారు. అనంతరం ఆయన వారితో మాట్లాడుతూ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తను సహకరిస్తానన్నారు. ఈ ప్రాంతం నుంచి మంచి క్రీడాకారులను గుర్తించి వారిలోని ప్రతిభను వెలికి తీయాలన్నారు. మంచి క్రీడా కారులను ప్రోత్సహించి వారిని అభివృద్ధిలోకి తీసుకొద్దామని ఆయన కోరారు.



## నేడు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నేడు (సోమవారం) ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గం౹౹ల వరకు డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే డయల్ యువర్ సిఎండి కార్యక్రమం ద్వారా తిరుపతి,చిత్తూరు, నెల్లూరు,కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల,అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లాల నుంచి వినియోగదారులు మొబైల్ నంబరు: 8977716661కు కాల్ చేసి తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురావచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా తమ విద్యుత్ సమస్యలను సిఎండి దృష్టికి తీసుకురాదలచిన వినియోగదారులు తమ వద్ద విద్యుత్ సర్వీసు నంబరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని కోరారు.ఈ సదవకాశాన్ని విద్యుత్తు వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పర్యావరణ భద్రతపై అవగాహన



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ 6 ఆధ్వర్యంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. పి.సంధ్య పర్యవేక్షణలో వేదాంతపురం గ్రామంలో పర్యావరణ భద్రత అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన అభివృద్ధి మానవ కార్యకలాపాల వల్ల పర్యావరణంపై కలిగే ప్రభావాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.సి.నాగేశ్వర రెడ్డి, డా.రెడ్డి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. పర్యావరణ సంరక్షణ అవసరం, సహజ వనరుల పరిరక్షణ, రోజువారీ జీవితంలో పర్యావరణ హిత చర్యలు పాటించాల్సిన ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేసి ప్రతి కుటుంబం ఒక మొక్క నాటి సంరక్షించాలని వాలంటీర్లను ప్రోత్సహించారు. కార్యక్రమంలో సుమారు 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదవాళ్ళకు దుప్పట్లు పంపిణీ - శ్రీసత్యసాయి చారిటబుల్ ట్రస్ట్



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మండలం వేడాం చిన్నమిట్ట కండ్రిగ ఎస్సీ కాలనీలో నివసిస్తున్న పేదవాళ్లకు శ్రీకాళహస్తి పట్టణం బస్టాండ్ ప్రాంతంలో ఉన్న బిక్షగాలకు ప్రస్తుతం అధిక చలి కారణంగా వారికి దుప్పట్లను శ్రీ సత్య సాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ముత్యాలమ్మ గుడిలో శ్రీ సత్య సాయి బాబా అన్నదానం. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాండు రంగయ్య లలితమ్మ దామోదర్ నాయుడు మునికృష్ణయ్య జంగయ్య మిద్దెల రామయ్య సునీల్ రెడ్డి మధు మొదలైన వాళ్ళు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ...



**సూళ్లూరుపేట : రూరల్, మేజర్‌న్యూస్:** .. తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 68 మంది పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిబాబా మాట్లాడుతూ ప్రస్తుతం చలి , మంచు, ప్రభావం ఎక్కువ ఉండంతో రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో దుప్పట్లును పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చదువుల చక్రవర్తి, తన్నీరు శేషగిరిరావు, సుంకర ప్రతిమ, నాదెండ్ల శాంతకుమారి, మాలకొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి కుప్పం పర్యటన.



**కుప్పం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడిగా నియమితులైన షణ్ముగం రెడ్డి కుప్పం నియోజకవర్గంలో ఆదివారం పర్యటించారు. జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారి కుప్పంలో పర్యటించడంతో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఘన స్వాగతం పలికారు. అదే విధంగా కుప్పం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.శాలువాతో సత్కరించి , గజమాలు వేసి పెద్ద ఎత్తున నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనగుణంగా ప్రతి ఒక్కరు పార్టీ కోసం సమిష్టిగా పనిచేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.తన పై నమ్మకంతో సీఎం చంద్రబాబు చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని, పార్టీ శ్రేణులను కలుపుకుని పార్టీ అభివృద్ధి కోసం ముందుకు సాగుతానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పీఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కాణిపాకం వెంకటేష్, మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్,రెస్కో డైరెక్టర్ మురళి, మొదలేరు కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, వినోద్, క్లస్టర్ ఇంచార్జి వేడి, సతీష్ మరియు కుప్పం నియోజకవర్గ ముఖ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి హిందువు ఇంట్లో భగవత్ గీత ఉండాలి

- తల్వాయిపాడులో హిందూ సమ్మేళన కార్యక్రమం
- ముఖ్య అతిధులుగా పాల్గొన్న ప్రణవాత్మనంద సరస్వతి
- భక్తులకు అన్నదానం చేసిన పెంచలయ్య యాదవ్ కుటుంబం




**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ప్రతి హిందువు ఇంట్లో భగవత్ గీత తప్పనిసరిగా ఉండాలని ప్రసంగీకులు ప్రణవాత్మనంద సరస్వతి స్వామి అన్నారు. మండలంలోని తల్వాయిపాడు గ్రామం నందు వీర్లయ్య స్వామి దేవస్థానం ప్రాంగణంలో హిందూ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా విచ్చేసిన ప్రణవాత్మనంద సరస్వతి స్వామి మాట్లాడుతూ ప్రతి హిందువు బిడ్డ తల్లి తండ్రులను గురువులను గౌరవవించాలన్నారు.భారతదేశ స్వరూపమే హిందూ దర్మం,సంస్కృతి,మరియు హిందూ సమాజమన్నారు.హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి,సమైక్య పరచి మన దేశాన్ని విశ్వ గురువులుగా మన దేశాన్ని ఏర్పాటు చేయడం లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం నాడు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ప్రస్తుతం ఉన్న హిందూ సమాజం పట్ల గౌరవభావం, ఏకాత్మతా భావన, సామాజిక సమరసత, స్వధర్మం పట్ల అంకితభావం, వంటి వాటిని వికసించేందుకు ప్రతి ఒక్క హిందువులు భాగస్వామ్ కావాలని పిలుపునిచ్చారు. అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురు ఆకట్టుకున్నాయి అనంతరం అదే గ్రామానికి చెందిన కె.పెంచలయ్య యాదవ్ భక్తులకు అన్నదాన ప్రసాదం వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఎద్దల నరేంద్ర రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు కలిచేటి నరసింహులు,స్థానిక మాజీ సర్పంచ్ గంగాబత్తిన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గెజిట్ నోటిఫికేషన్ వచ్చే వరకూ పోరాటం



**గూడూరు మేజర్ న్యూస్:** గూడూరు నెల్లూరు జిల్లాలో కలిపినట్లు గెజిట్ నోటిఫికేషన్ వచ్చేంత వరకూ ఉద్యమం కొనసాగుతుందని గూడూరు జిల్లా సాధన సమితి జేఏసీ కన్వీనర్ బి దశరథరామిరెడ్డి అన్నారు. ఆదివారం గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ దీక్షా శిబిరంలో జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు ఆదివారం 22వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక నాయకులు, సీపీఐ, బీఎస్పీ, మైనారిటీ నాయకులు కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వివిధ టివిలలో, ఆదివారం పలు పత్రికల్లో వచ్చిన సమాచారం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. అయితే తుది నోటిఫికేషన్ వచ్చినంత వరకూ దీక్షలను కొనసాగిస్తామన్నారు. ఉద్యమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జేఏసీ సెంట్రల్ కమిటీ కో కన్వీనర్ సీహెచ్. ప్రభాకర్ మాట్లాడుతూ ఉద్యమాన్ని కొనసాగించే నిర్ణయం సరైందేనన్నారు. సమిష్టి కృషితో జిల్లా సాధించుకున్నట్లు తెలిపారు. జిల్లా సాధన సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ జమాలుల్లా మాట్లాడుతూ ఈ ఉద్యమ అంకురార్పణకు గూడూరు శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ స్ఫూర్తితోనేనన్నారు. గత నెల 28వ తేదిన కోటలో నిర్వహించిన ప్రజా దర్బార్లో ఆ ప్రాంత ప్రజలు గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరులో విలీనం చేయాలని ఇచ్చిన అర్జీ పై ఎమ్మెల్యే ఘాటుగా స్పందించి సంచలన వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. గూడూరును జిల్లా చేయాలని లేనిపక్షంలో నెల్లూరులో విలీనం చేయాలని సంచలన ప్రకటన చేశారు. ఎమ్మెల్యే స్ఫూర్తితోనే ఉద్యమం పురుడు పోసుకుందన్నారు. 22 రోజులపాటు దీక్షల్లో కూర్చున్న వివిధ సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాల నాయకులు, దీక్ష శిబిరంలోకి అడుగుపెట్టి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ, ఉద్యమానికి సహకారం అందిం చిన దాతలకు పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ట్రెజరర్ శంకర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ టీ. నాగేశ్వర్ రావు, వివిధ విభాగాల కన్వీనర్లు రాజేంద్ర ప్రసాద్, ఉడతా శరత్ యాదవ్, భాస్కర్ గౌడ్, అట్ల రవి, మురళీ సింగ్, రవి చంద్ర, సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్ రావు, షఫీ మౌలానా, మునవ్వర్, పాణి, మురళీ, పురుషోత్తం రావు, వెంకటయ్య, విద్యార్థి సంఘ నాయకుడు మస్తాన్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 డివిజనల్ సెక్రటరీ జీ. శివ శంకర్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సెక్రటరీ సీహెచ్. శ్రీనివాసులు, కే. మహేశ్వరయ్య, జీ. నవీన్ కుమార్, కే. నటరాజా, ఆర్. శ్రీనివాస్ రాజు, విద్యుత్ ఉద్యోగులు, టీచర్లు, విశ్రాంత ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## పోరాటాలు పుట్టిల్లు తెలుగుదేశం: - డా జి దశరధాచారి, మిన్నల్ రవి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆత్మగౌరవ పరిరక్షణే ధ్యేయంగా స్వర్గీయ నందమూరి తారకరామారావు చేతులు మీదుగా స్థాపించబడి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖ్యాతిని ద్విగుణీకృతం చేసేలా గడచిన నాలుగు దశాబ్దాలుగా తెలుగు నేలపై వర్ధిల్లుతున్న తెలుగుదేశం పార్టీ పోరాటాల పుట్టిల్లు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో గత వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడైన రంగినేని చెంచయ్య నాయుడు ఇటీవల శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం ఆయనకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దశరధాచారి, మిన్నల్ రవి ఆధ్వర్యంలో చిరు సన్మానం చేశారు. ఇతర ప్రభుత్వ నామినేటెడ్, తెలుగుదేశం పార్టీ పదవులలో నియామకాలు పొందిన వారికి కూడా ఆత్మీయ సత్కారం చేశారు. నిబద్ధత, క్రమశిక్షణ, అంకితభావం కలిగిన నిఖార్సైన కార్యకర్తల బలంతో గడచిన నాలుగు దశాబ్దాలుగా తెలుగువారి సంక్షేమం, అభివృద్ధి కొరకు చిత్తశుద్ధితో పనిచేసే తెలుగుదేశం పార్టీలో సభ్యత్వం కలిగి ఉండటం తాము గర్వంగా భావిస్తున్నామని సన్మాన గ్రహీత చెంచయ్య నాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో జగన్ రెడ్డి యొక్క సైకో బృందం సాగించిన అరాచకాలను ధైర్యంగా ఎదుర్కొని, దుష్ట పాలనను అంతం చేసి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడటానికి తమ మానప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన ప్రతీ ఒక్కరికి తగిన గుర్తింపు, గౌరవం దక్కేలా చూడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డా.జి.దశరధాచారి, మిన్నల్ రవి, సుబ్బయ్య, కాసరం రమేష్, డా.యం.ఉమేష్ రావు, షేక్ ఖాదర్ బాషా, డి.వి.నారాయణ, బీమాల భాస్కర్ ముదిరాజ్, వజ్రం కిషోర్, షఫీ, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, యస్వీ రమణ, కోట చంద్రశేఖర్, అనిత, నివేదిత, అనూష, గంగిరెడ్డి, కుమార్, శ్రీనివాసులు రెడ్డి, సన్నీ, రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, నాగరాజు, కె.వి.ప్రతాప్, కొట్టే అనిల్, మురళీ రెడ్డి, షేక్ బషీర్, అబ్దుల్ కరీం, అస్మత్, మీర్జావలి, సంజాకుల మురళీకృష్ణ, భాస్కర్, రాఘవులు యాదవ్, ప్రభాకర్, యాదగిరి, సుజిత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## తొట్టంబేడు మండలంలో సాటర్లు, మోటర్లు దొంగతనాలు : రైతులకు ప్రతి సీజన్‌లో నష్టాలు

**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** తొట్టంబేడు మండలం గురప్ప నాయుడు కండ్రిగ, చిన్న కన్నలి, పెద్ద సింగమాల, చిటత్తూరు రైతులకు సంబంధించిన విద్యుత్తు మోటర్లు, స్టాటర్లు దొంగిలించడం జరిగింది. గురప్పనాయుడు కండ్రిగ గ్రామంలో 30 స్టాటర్లు, చిన్న కన్నలి, పెద్ద సింగమాలలో 28 స్టాటర్లు దొంగిలించడం జరిగింది. ప్రతి సీజన్‌లో కొత్తపేట మండలం ప్రతి గ్రామంలో రైతులకు సంబంధించిన విద్యుత్ వైర్లు, స్టార్టర్ లు, మోటర్లు దొంగతనాలు జరుగుతున్నాయి. పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు వెంటనే స్పందించి విద్యుత్ వైర్లు, సాటర్లు, మోటర్లు దొంగిలించిన దొంగలను పట్టుకుని రైతులుకు న్యాయం చేయాలని ఆ ప్రాంత రైతులు కోరుతున్నారు.





# తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ప్రకటించేంతవరకు ఉద్యమం ఉధృతం

**కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్**

**బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో భారీ బైక్, ఆటో ర్యాలీ**

**రైల్వే డివిజన్ తో రాయలసీమ ప్రజలకు రైతులకు వ్యాపారులకు, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు**



**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలో 5 జిల్లాలో వెనుక బడిన రాయలసీమ రైతులకు విద్యార్థులకు వ్యాపారులకు, శ్రీవారి భక్తులకు ఎంతో మేలు చేసే తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ప్రకటించేంతవరకు ఉద్యమం ఆగదని తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ హెచ్చరించారు తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తిరుపతి బాలాజీ రైల్వేడివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలో భారీ ఎత్తున బైక్, ఆటో ర్యాలీని నిర్వహించారు. ఎస్వీ తారకరామా స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ బాలాజీ కాలనీ వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం మీదుగా వెస్ట్ చర్చి, ఎంఆర్ పల్లి కూడలి,అన్నమయ్య సర్కిల్,లక్ష్మీపురం సర్కిల్, పూర్ణకుంభం సర్కిల్, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ సాగింది. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంత తిరుపతిలో ఏ వన్ గ్రేడ్ రైల్వే స్టేషన్గా తిరుపతి స్టేషన్ ప్రయాణికు లకు సేవలు అందిస్తోందన్నారు. ఏటా సుమారు రూ.300కోట్ల ఆదాయాన్ని అందిస్తూ శ్రీవారి భక్తులతో విరాజిల్లు తున్న తిరుపతి రైల్వేస్టేషన్‌కు అన్ని రకాల అర్హతలు ఉన్నప్పటికీ సుదీర్ఘకాలంగా రైల్వే డివిజన్ అందని ద్రాక్షగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ చేసినప్పటికీ ఆ అవకాశాన్ని గుంటూరుకు తన్ను కొని పోయారని చెప్పారు. గుంటూరు విజయవాడ పక్క పక్కనే ఉన్నప్పటికీ రెండు డివిజన్లుగా ఉన్నాయన్నారు. తిరుపతికి పక్కనే అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు సమీపంలోని ఓబులవారిపల్లె విజయవాడ డివిజన్లో ఉండడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. గుంతకల్లు డివిజన్ కార్యాలయం తిరుపతికి 350కిలోమీటర్ల దూరంలో ఉందని తిరుమలకు వీఐపీలు ఇతర ప్రముఖు లు వచ్చిన సందర్భంలో రైల్వే అధికారులకు కూడా ఇబ్బందిగా మారిందని వివరించారు. తిరుపతి రైల్వే డివిజన్ ప్రకటించడం ద్వారా రాయలసీమ జిల్లాలోని బొప్పాయి, అరటి టమోటా, వేరుశనగ, మామిడి ఇతర కూరగాయల పంటలను ఢిల్లీ,ముంబై, కలకత్తా వంటి దూరప్రాంతాలకు రవాణాచేసే గూడ్స్ సౌకర్యం మెరుగవుతుందని తెలిపారు. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక పర్వ దినాల్లో అదనపు రైళ్లు, అదనపు బోగీలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 20 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. రాయల సీమప్రాంతం ఎంతగానో అభివృద్ధిచెందుతుందని, భారత దేశంలో రైల్వేనిబంధనల మేరకు అన్ని అర్హతలు ఉన్నప్ప టికీ రైల్వే డివిజన్‌గా తిరుపతిని ప్రకటించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తిరుపతిని బాలాజి డివిజన్‌గా ప్రకటించా లని గత 30 సంవత్సరాలనుండి డిమాండ్ ఉందన్నారు. విశాఖపట్నంను రైల్వే జోన్‌గా ప్రకటించిన సమయంలో కూడా తిరుపతిని విస్మరించడం బాధాకరమ న్నారు. రైల్వేల పరంగా రాయలసీమ ప్రాంతానికి తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి జోన్ డివిజన్ ఉందని, కోస్తా ప్రాంతానికి విజయవాడ, గుంటూరు డివిజన్లు ఉన్నా యని, రాయలసీమ జిల్లాలకు మాత్రం గుంతకల్ డివిజన్ ఒక్కటే ఉందన్నారు. ఈ ప్రాంత వాసుల చిరకాలకోరిక బాలాజీ రైల్వే డివిజన్ అని దీన్ని సాధించేందుకు ఇటీవల కేంద్ర మంత్రులను కలవడం జరిగిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కృషితో త్వరలోనే ఈ కల సాకారమవుతుందని ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సంక్రాంతికి తన స్వగ్రామం నారావారిపల్లికి రానున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కూడా కలిసి సమస్యను వివరించనున్నట్లు తెలిపారు. ర్యాలీలో బాలాజీ రైల్వేడివిజన్ ప్రకటించాలి. మా హక్కులు కాపాడండి అంటూ చేసిన నినాదాలతో తిరుపతి మారు మోగింది. బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్‌కుమార్ కన్వీనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కమిటీ సభ్యులు తిరుపతి ఫిలిం ఛాంబర్ చైర్మన్ ఎమ్ వేణుగోపాల్ రెడ్డి, ఛాంబర్ అఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షు లు కె.విచౌదరి, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ విశ్వనాథ్ రెడ్డి, నాయకులు సూరినేని బుజ్జి బాబు నాయుడు, కె.కళాదర్, స్విమ్స్ కార్మిక నాయకులు కృష్ణమూర్తి, సి.ఆర్.కె శేషగిరి రావు, యు.ప్రసాద్ రావు, సి.కృష్ణయ్య, మునీశ్వర్ రెడ్డి,టీ వి రావు, తిరుపతి రైల్వే శ్రీ సుదర్శన ఆదర్శ ఆటో స్టాండ్ ప్రెసిడెంట్ ఐఎస్‌ఖాజా, టిడిపి నాయకులు కృష్ణయాదవ్, జనసేన పార్టీ నాయ కులు రాజేష్ యాదవ్, ఓబుల్ రెడ్డి, ఆట యూనియన్ నాయకులు కార్మిక నాయకులు విద్యార్థులు యువజన, విద్యార్థి ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# తొండవాడ వైన్ షాపులో షార్ట్ సర్క్యూట్

**25 లక్షల రూపాయల వైన్ దగ్ధం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ లో ఏర్పాటు చేసిన వైన్‌షాప్‌లో షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగాయి. దీంతో ఆదివారం సాయంత్రం 25 లక్షల రూపాయల మద్యం దగ్ధమైనట్టు వైన్ షాప్ యాజమాన్యం తెలియజేసింది. వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం తొండవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణంలో ఆదివారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. దీంతో ఒక్కసారిగా షాపులో మంటలు రావడంతో షాపులో పనిచేస్తున్న సిబ్బంది పరుగులు తీశారు. మంటలు ఒక్కసారిగా రావడంతో మంటలను అదుపు చేసేందుకు సిబ్బంది ప్రయత్నాలు చేశారు. స్థానికులు మంటలు అదుపు చేసేందుకు ప్రయ త్నాలు చేశారు. మంటలు అదుపు లేకపోవడంతో షాప్ లో ఉన్న మద్యం కాలి బూడిద అయింది. మంటలను అదుపు చేయడానికి పలువురు ప్రయత్నాలు చేశారు. తిరుపతి అగ్నిమాపక సిబ్బంది కూడా సమాచారాన్ని అందించారు. మంటలు ఎగిసిపోవడంతో షాపులో ఉన్న దాదాపు 25 లక్షల రూపాయల మద్యం బాక్సులు అగ్నికి ఆహుతి అయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వలన ప్రమాదం జరిగిందంటూ షాప్ యజమాని భాస్కర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. విద్యుత్ శాఖ అధికారుల వైఫల్యం వల్లనే షార్ట్ సర్క్యూట్ సంబంధించిన వైన్ షాప్ యాజమాన్యం ఆవేదన వ్యక్తం చేస్తున్నది. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని వైన్ షాప్ యాజమాన్యం కోరుతున్నారు.






# 32 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** అక్రమంగా దాచిపెట్టిన 32 ఎర్రచందనం దుంగలను ఆదివారం ఉదయం స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బి.సుదర్శన్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ డీఎఫ్ఓ ఆదేశాల మేరకు తన ఆధ్వర్యంలో పాదిరేడు గొల్లపల్లి బీట్ నందు దిగువ నేరేడుచర్లం ప్రదేశం వద్ద కూంబింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో ఓ ప్రదేశంలో అక్రమంగా దాచి పెట్టిన 32 ఎర్రచందనం దుంగలను తాము గుర్తించామన్నారు.వాటి బరువును చూడగా 165 కేజీలు ఉందన్నారు. స్వాధీనం చేసుకున్న ఎర్రచందనం దుంగలను తిరుపతి సర్కిల్ ఆఫీసుకు చేర్చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎం.మునియా నాయక్, చెల్లూరు బేస్ క్యాంప్ వాచర్లు పాల్గొన్నారు.



# వైకుంఠ ఏకాదశికి తిరుమలలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు పూర్తి

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల ఆస్థాన మండపంలో జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన భద్రతా సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడాతు వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాలలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వైకుంఠ ద్వార దర్శనార్థం స్థానిక ప్రజలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుం డా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు.



తిరుమలలో సుమారు 2000 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు, తిరుమలతో పాటు తిరుపతి, జిల్లా వ్యాప్తంగా ఉన్న అనుబంధ ఆలయా లలో కూడా ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అన్నారు. వైకుంఠ ద్వార దర్శనం మొత్తం 10 రోజులు (30-12-2025 నుండి 08-01-2026 వరకు) కొనసాగుతుందని, 29 రాత్రి 30వ తేదీ తెల్లవారుజాము నుండి దర్శనం ప్రారంభమవుతుందన్నా రు. డిసెంబర్ 30, 31, జనవరి 1 తేదీలలో టోకెన్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనం ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ ద్వారా అన్ని రాష్ట్రాల నుండి సుమారు 25 లక్షల మంది భక్తులు అప్లై చేయగా, ఒక్కో రోజుకు సుమారు 60,000 టోకెన్లు చొప్పున భక్తులు దర్శనాలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని వెల్లడించారు.టోకెన్లు పొందిన భక్తులు ప్రశాంతమైన వాతా వరణంలో వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వారితో సమన్వయం చేసుకొని పోలీసులు విధులు నిర్వహిస్తున్నారన్నారు. భక్తులు క్రమ శిక్షణతో, సౌమ్యంగా వ్యవహరించి, తోటి భక్తుల మనోభావా లకు భంగం కలగకుండా సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.మనమంతా భగవంతుని సేవ చేయడానికి మాత్రమే వచ్చామని గుర్తుంచుకోవాలన్నారు. అలాగే భక్తులు తమ విలువైన ఆభరణాలను జాగ్రత్తగా చూసుకోవాలని, తమతో వచ్చిన పిల్లలు మరియు వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. టీటీడీ నిబంధనలు, పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.ఈ సమా వేశంలో అదనపు ఎస్పీలు రావి మనోహర్ చారి (శాంతి భద్రతలు), పై రామకృష్ణ, తిరుమల శ్రీనివాసులు, పరిపాలన నాగభూషణరావు, క్రైమ్ డీఎస్పీలు, భక్తవత్సలం తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ
దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి
వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా
అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## వైకుంఠ ద్వార దర్శనాలను భక్తులకు దివ్య అనుభూతిగా మార్చాలి



**తిరుమల మేజర్‌న్యూస్:** భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగం వైకుంఠ ద్వార దర్శనాల విధులపై టీటీడీ ఉద్యోగులు, పోలీసులకు అదనపు ఈవో దిశా నిర్దేశం. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న ప్రతిష్టాత్మక వైకుంఠ ద్వార దర్శనాలకు విచ్చేసే భక్తులకు స్వామివారి దర్శనాన్ని దివ్య అనుభూతిగా మార్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. తిరుమలలోని ఆస్థాన మండపంలో ఆదివారం సాయంత్రం ఆయన వైకుంఠ ద్వార దర్శనాలకు డిప్యూటేషన్ విధులకు విచ్చేసిన టీటీడీ ఉద్యోగులు, పోలీసులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసారి వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్ల కేటాయింపులో విధానాత్మక మార్పులు తీసుకొచ్చినట్లు చెప్పారు. వైకుంఠ ద్వార దర్శన విధులకు వచ్చిన సిబ్బంది వ్యవస్థను పూర్తిగా అర్థం చేసుకుని సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా 24 గంటలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. భక్తుల భద్రత, రద్దీ నిర్వహణకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక ఏఐ సాంకేతికత వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఈ సాంకేతికత ద్వార భక్తులు, వాహనాల రద్దీపై ప్రత్యక్ష పర్యవేక్షణ కొనసాగుతుందని పేర్కొన్నారు. టీటీడీ, పోలీస్, విజిలెన్స్ విభాగాల నుండి ఐటీ నిపుణులు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు భక్తుల సమాచారాన్ని అప్డేట్ చేస్తూ వైకుంఠం క్యూ కాంప్లెక్స్-1 లోని ఇంటిగ్రేటెడ్ ఏఐ కమాండ్ కంట్రోల సెంటర్ లో ప్రదర్శించాలని చెప్పారు. భవిష్యత్తులో తిరుమలకు వచ్చే భక్తుల కోసం సమస్య రహిత వ్యవస్థను నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలియజేశారు. ఈ సమావేశంలో టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, %ణఖీూ% ఫణికుమార్ నాయుడు ఇతర టీటీడీ ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



**తిరుపతి, రెవెన్యూ,మేజర్ న్యూస్.** 141 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ నందు సుదీర్ఘ కాలం పాటు వివిధ స్థాయిల్లో పనిచేసినటువంటి సీనియర్ నాయకులు %ూజజ% ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు ఘనంగా సన్మానం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ 140 సంవత్సరాల పాటు సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి ఘనమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల పార్టీ అని భారతదేశాన్ని బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి విముక్తి కలిగించి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువును అందించినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఈనాడు ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలేనని వాటిలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు (ఐఐటీ, ఐసర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు,), సాంకేతిక విప్లవం(గ్లోబలైజేషన్), ఇస్రో వంటి వాటిని ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ముందుండే విధంగా నడిపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అంటే ఉద్యమాల పార్టీ అని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జిల్లాలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన పార్టీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో పార్టీ కోసం నిత్యం శ్రమిస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా %ూు% సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని వార్లకు దుశాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజిత్, నాగరాజు, అరుణ్, మహేష్,చరణ్, మాస్ తదితరులు పాల్గొన్నారు

## శరవేగంగా పంచాయతీల అభివృద్ధి




**కుప్పం, మేజర్ న్యూస్:**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం , పికెఎం-ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ,రెస్కో చైర్మన్ ప్రతాప్ ,మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ ల చొరవతో కుప్పం మండల గోనుగూరు పంచాయితిలో ఆదివారం నూతన ఇనుప కరెంట్ స్తంబాలకు మరమ్మతులు చేసి మార్చారని మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పవన్,స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానిక ప్రజలు ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చౌడప్ప,మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ,కో యూనిట్ రమేష్ ,పార్టీ అధ్యక్షుడు కార్తిక్ ,ఐటీడీపీ వినోద్ మరియు టీడీపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా మండల విద్యాశాఖ పదవీ విరమణ

**యాదమరి మేజర్ న్యూస్ :** యాదమరి మండలంలో నాలుగు సంవత్సరాలు గా మండల విద్యాశాఖ అధికారి గా పనిచేసి నేడు పదవీవిరమణ చేస్తున్న రుక్మిణమ్మ గారికి ఘనంగా ఉపాధ్యాయులు సన్మాన కార్యక్రమం నిర్వహించినారు. యం.ఇ.ఒ 2 ప్రసాద్ అధ్యక్షతఈ కార్యక్రమంజరిగింది పూర్వపు డి.ఇ.ఒ,ప్రస్తుత డైట్ ప్రిన్సిపాల్ వరలక్ష్మి ,డి.వై.ఇ.ఒ ఇందిర ప్రజాపతినిధులు ముఖ్య అతిధులువిచ్చేసారు. పి.అర్.టి యు రాష్ట్ర నాయకులు ఎ.యం.గిరిప్రసాద్,కనకాచారి,జిల్లాప్రధాన కార్యదర్శి ఎ.విజయ భాస్కర్ రెడ్డి,ఎస్.టి.యు.జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, యు.టి.ఏఫ్ రెడ్డప్ప నాయుడు ,ఎ.పి.టి.ఏఫ్ జె అమరనాధ నాయుడు చిత్తూరు యం.ఇ.ఒ మోహన్,బంగారుపాళ్యం యం.ఇ.ఒ రమేష్ బాబు, గుడిపాల యం.ఇ.ఒ గణపతి. మహిళ నాయకులు హిమబిందు, టీచర్స్ లత, విజయలక్ష్మి, నిరజ, అఖిలేండేశ్వర,రెహన,రేఖా,లక్ష్మీ దేవి,జయశ్రీ, రాధిక,రెడ్డిమ్మ,





## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 సంవత్సరాలు పూర్తి చేసుకొని,141 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం ఉదయం తిరుపతి నగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి,వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు తేజోవతి, ముని శోభ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షురాలు తేజోవతి,ముని శోభలు మీడియాతో మాట్లాడారు. భారతదేశానికి స్వతంత్రాన్ని తీసుకొచ్చి, సమానత్వాన్ని ఇచ్చి, అంటరానితనాన్ని రూపుమాపి, పత్రికా స్వేచ్ఛను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. దేశ జబాలో 85% ఉన్న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు రిజర్వేషన్లు ఇచ్చి, తద్వారా పై వర్గాలు ఉన్నత విద్యను అభ్యసించి, నేడు ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. దేశంలో మారుమూల గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలు, రోడ్లు, వీధిలైట్లు, ఇంటింటికి కరెంట్ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్సేనని పేర్కొన్నారు. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో పనిచేయడం తమకు చాలా గర్వకారణంగా ఉందన్నారు. నేడు కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్న అధికార ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తోందన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ గారి నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడికక్కడ ఉద్యమించి, ప్రజల్లో చైతన్యం తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాబోవు రోజుల్లో కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తలపా దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పాటు వివిధ స్థాయిల్లో పనిచేసినటు వంటి సీనియర్ నాయకులు పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులుని ఘనంగా సన్మానం చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ 140 సంవత్సరాలు పాటు సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి ఘనమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజలు పార్టీ అని భారతదేశాన్ని బ్రిటిష్ వారి కబంధ హస్తాలు నుండి విముక్తి కలిగించి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువును అందించినటు వంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఈనాడు ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలేనని వాటిలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు ఐఐటీ, ఐసర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, సాంకేతిక విప్లవం గ్లోబలైజేషన్ , ఇస్రో వంటి వాటిని ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ముందుండే విధంగా నడిపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అంటే ఉద్యమాలు పార్టీ అని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, జిల్లాలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన పార్టీకి పూర్వ వైభవం సంతరించు కుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోసం నిత్యం శ్రమిస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండలం అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండలం అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని లకు దుశాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజిత్, నాగరాజు, అరుణ్, మహేష్, చరణ్, మాస్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి జిల్లా ఎస్టీయూ అధ్యక్షులుగా వి సుధాకర్ యాదవ్



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి డివిజన్ ఎస్టియు తిరుపతి జిల్లా అధ్యక్షుడిగా వి. సుధాకర్ యాదవ్ శ్రీకాళహస్తి మేజర్ న్యూస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్టియు తిరుపతి జిల్లా నూతన జిల్లా కార్యవర్గం ఎన్నికలలో ఎస్టియు శ్రీకాళహస్తి డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు ఎస్టియు తిరుపతి జిల్లా కార్యవర్గానికి ఎన్నిక కావడం జరిగింది. ఎస్టియు శ్రీకాళహస్తి డివిజన్‌లో సంఘం బలం, ఐక్యత, క్రియాశీలతకు స్పష్టమైన నిదర్శనమని ఎస్టియు తిరుపతి జిల్లా నాయకులు పేర్కొన్నారు.

ఈ ఎన్నికలల్లో ఎస్.టి.యు శ్రీకాళహస్తి డివిజన్ నుంచి తొలిసారిగా ఎస్టియు తిరుపతి జిల్లా అధ్యక్షులుగా వి. సుధాకర్ యాదవ్ ఎన్నిక కావడం సంఘ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచింది అని అన్నారు. ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారం, హక్కుల పరిరక్షణ, ఎస్టియు సంఘం బలోపేతం కోసం ఆయన చేసిన నిరంతర సేవలను ఈ సందర్భంగా ఎస్టియు తిరుపతి జిల్లా నాయకులు ఘనంగా ప్రశంసించారు. ఎస్టియు శ్రీకాళహస్తి డివిజన్ నుంచి ఎస్టియు తిరుపతి జిల్లా కార్యవర్గానికి ఎన్నికైన సభ్యులు జిల్లా అధ్యక్షులు ఎస్టియు తిరుపతి జిల్లా వి. సుధాకర్ యాదవ్, రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్టియు చిర్రి హరికృష్ణ, యువ శ్రీ మురళి, అసోసియేట్ అధ్యక్షులు, ఎస్టియు తిరుపతి జిల్లా పిట్టి చెంగయ్య, పి. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు ఎస్టియు తిరుపతి జిల్లా నలపాటి సురేష్ , బి.ఎన్. కండ్రిగ గుమ్మడి మురళి, శ్రీకాళహస్తి ఉపాధ్యక్షులు ఎస్టియు తిరుపతి జిల్లా, తొండు కృష్ణయ్య, శ్రీకాళహస్తి ధన కిషోర్, జిల్లా కార్యదర్శులు ఎస్టియు తిరుపతి జిల్లా సూళ్లూరు స్టాలిన్, వెంపటి చిన్నయ్య, వరదయ్యపాలెం ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎస్టియు తిరుపతి జిల్లా మద్దూరు లక్ష్మయ్య, ఎం. శ్రీహరి, సి. శారదమ్మ, సమితి వెంకటేష్, శ్యామ్ సుందర్, ఆర్థిక కార్యవర్గ సభ్యులు ఎస్టియు తిరుపతి జిల్లా కె. మోతీలాల్, వరదయ్యపాలెం సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఎస్టియు తిరుపతి జిల్లా పోలూరు జగన్నాథం, బి.ఎన్. కండ్రిగ భవిష్యత్ కార్యాచరణ నూతనంగా ఎన్నికైన ఎస్టియు తిరుపతి జిల్లా కార్యవర్గం ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమస్యలు పరిష్కారం, సంక్షేమ కార్యక్రమాలు సమర్థవంతమైన అమలు, విద్యారంగ అభివృద్ధి కోసం ఎస్టియు తిరుపతి జిల్లా వ్యాప్తంగా సమిష్టిగా, ఉద్యమాత్మకంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఎస్.టి.యు జిల్లా నాయకులు స్పష్టం చేశారు.

## పేటలో ఘనంగా 141 వ కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవం...

**సూళ్లూరుపేట : మేజర్, న్యూస్:** తిరుపతి జిలా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని ఆర్టీసి బస్టాండ్ సెంటర్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141 వ అవిర్భావ దినోత్సవంను కాంగ్రెస్ పార్టీ పి.సిసి అధ్యక్షులు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు డిసిసి నాయుకుడు బాల గురవయ్య ఆధ్వర్యంలో నాయకులు , కార్యకర్తలు, 'ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో మొట్ట మొదటి సారిగా ప్రజాస్వామ్య పాలనలో ప్రజలను నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఆనాటి సంస్కృనలతోనే ఆనాటి బహుళార్థ పాదక ప్రాజెక్టుతోనే ఈనాడు దేశం నడుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు హరి, యాసిన్బాషా, బాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా పోలీస్ శాఖ వార్షిక నివేదిక- 2025

## వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీస్ శాఖ వార్షిక నివేదిక 2025 వివరాలను జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు జిల్లా ప్రధాన కార్యాలయం నందు ఆదివారం వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మన తిరుపతి జిల్లా ప్రపంచ ప్రసిద్ధ ఆధ్యాత్మిక కేంద్రం. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు వెలసిన దివ్య క్షేత్రం. జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీకాళహస్తితో పాటు తిరుచానూరు, నారాయణవనం, నాగలాపురం, శ్రీనివాస మంగాపురం, తలకోన లాంటి పుణ్య క్షేత్రాలు తిరుపతి జిల్లాలో వెలసి ఉన్నాయి. మన దేశానికే తలమానికమైన శ్రీహరికోట అంతరిక్ష రాకెట్ కేంద్రం, శ్రీసిటీ, తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయంలతో కూడి వున్నది, తిరుపతి మరియు రేణిగుంట నందు రైల్వే స్టేషన్లు కలవు. అలాగే 05 విశ్వ విద్యాలయాలు, అనేక కళాశాలలతో కూడి ప్రముఖ విద్యా కేంద్రంగా కూడా బాసిల్లుతున్నది. అంతే కాకుండా తిరుపతిలో స్విమ్స్, రుయా, బర్డ్ హాస్పిటల్ అనేక కార్పొరేట్ హాస్పిటళ్ళు ఉన్నవి. రోజూ వచ్చే లక్షలాది యాత్రికుల ప్రజల రక్షణే ప్రధమ ధ్యేయంగా, తిరుపతి పట్టణము హైవే లలో నిరంతరం ట్రాఫిక్ ను నియంత్రణ క్రమబద్ధీకరణ చేస్తూ జిల్లా పోలీస్ శాఖ అకుంఠిత దీక్షతో రాత్రి, పగలు అని తేడా లేకుండా శాంతి భద్రతల పరిరక్షణలో ఎల్లప్పుడు ముందున్నదని చెప్పడానికి సంతోషిస్తున్నాము. అదేవిధంగా జిల్లాకు వచ్చే వివిధ రకాల వి.ఐ.పి ల భద్రతలో ఎలాంటి రాజీ పడకుండా మరియు సామాన్యమైన ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. సమాజాన్ని పట్టి పీడిస్తున్న గంజాయి మాదకద్రవ్యాలను అరికట్టడంతో పాటు, టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న వేళ ప్రజలు సైబర్ నేరాలబారిన పడకుండా వారికి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు సైబర్ బాధితులకు జిల్లా పోలీస్ శాఖ అండగా ఉండి, సైబర్ నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టడం జరిగింది.

**తిరుపతి జిల్లా వార్షిక నేరాల వివరాలు...** పటిష్టమైన పకడ్బందీ భద్రతా ఏర్పాట్లతో - నేర నియంత్రణ చర్యలు. 2024వ సంవత్సరంలో 9118 కేసులు నమోదు కాగా ఈ సంవత్సరము 9253 కేసులు నమోదు కాబడ్డాయి. మొత్తంగా గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం కేసుల నమోదు శాతము 0.71% మేరకు స్వల్పంగా పెరిగింది. దేహ సంబంధిత నేరాల లో 2024 లో 1095 నేరాలు జరగగా 2025 లో 1029 నేరాలు జరిగినాయి. లిఆస్తి సంబంధిత నేరాలలో 2024లో 1052 నేరాలు జరగగా 2025లో 1109 నేరాలు జరిగినాయి. రోడ్డు ప్రమాదాలలో 2024లో 1143 ప్రమాదా లు జరగగా 2025 లో 1145 ప్రమాదాలు జరిగినాయి. సైబర్ నేరాలలో 2024లో 241 నేరాలు జరగగా 2025 లో 186 నేరాలు జరిగినాయి. వైట్ కాలర్ నేరాలలో 2024 లో 571 నేరాలు జరగగా 2025 లో 563 నేరాలు జరిగినాయి. ఇతర బిఎన్ఎస్ నేరాలలో 2024లో 2257 నేరాలు జరగగా 2025 లో 3202 నేరాలు జరిగినాయి.

**సైబర్ క్రైమ్ నేరాల కేసుల నమోదు శాతం తగ్గింది...** 2024 ఎన్‌సిఆర్‌పిల ద్వారా నమోదైన సైబర్ కేసులలో ఇప్పటివరకు రూ.12,31,75,974ల నగదును సైబర్ నేరగాళ్ళు దోచుకోగా రూ.2,30,34,078ల నగదును రికవరీ చేసి నేరుగా భాధితులకు రీఫండ్ చేయించడం జరిగింది. 2025 ఎన్‌సిఆర్‌పి ల ద్వారా నమోదైన సైబర్ కేసులలో ఇప్పటివరకు రూ.14,45,13,864 నగదును సైబర్ నేరగాళ్ళు దోచుకోగా రూ.3,53,01,114 నగదును రికవరీ చేసి నేరుగా భాధితులకు రిఫండ్ చేయించడం జరిగింది.

**మొబైల్ ఫోన్ల రికవరీ...** బాదితులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీచేసి వాటిని బాదితులకు సకాలంలో అందించడంలో తిరుపతి జిల్లా పోలీస్ శాఖ మన రాష్ట్రంలోనే "ప్రధమ స్థానం" లో ఉన్నది. లి2024 సం.లో మొబైల్ హంటు అప్లికేషన్ సేవల ద్వారా వచ్చిన ఫిర్యాదులలో, "రూ.4,00,60,000



విలువ గల 2003 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి భాధితులకు అందజేయడం జరిగింది. 2025 సం.లో ఇప్పటిదాకా "రూ.4,97,00,000 విలువ గల 2485 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి భాధితులకు అందజేయడం జరిగింది. మొబైల్ హంటుఅప్లికేషన్ సేవల ద్వారా మొబైల్ రికవరీలో తిరుపతి జిల్లా రాష్ట్రములోనే ప్రధమ స్థానంలో ఉన్నది.

**పటిష్టమైన కోర్ట్ మానిటరింగ్ వ్యవస్థ...** జిల్లాలో గతంలో జరిగిన పోక్సో, రేప్, మర్డర్ ఇతర ముఖ్యమైన నేరాల యొక్క విచారణలను ప్రత్యక్షంగా పర్యవేక్షిం చి, తప్పు చేసిన నిందితులకు చట్ట ప్రకారం తగిన జైలు శిక్షతో పాటు, జరిమానా పడేలా పటిష్టమైన కోర్ట్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది.

**ఫోక్సో రేప్‌కేసులు 10...** కోట, తిరుచానూర్, వెంకటగిరి, సూళ్ళూరుపేట(2), చంద్రగిరి, శ్రీకాళహస్తి రూరల్, చిల్లకూరు, బుచ్చినాయుడు, నాయుడుపేట పోలీస్ స్టేషన్లకు సంబందించిన పోక్సో మరియు రేప్ కేసులలో పైన తెలిపిన విధంగా శిక్ష పడింది.

**హత్య కేసులు 09...** కేవిబి.పురం, తిరుపతి తూర్పు, నారాయణవనం, రామచంద్రాపురం, చంద్రగిరి, ఏర్పేడు, తిరుపతి పడమర, సూళ్ళురుపేట, ఓజిలి పోలీస్ స్టేషన్లకు సంబందించిన హత్య కేసులు.

**పి.డి యాక్ట్ కేసులు...** ఈ సంవత్సరంలో శాంతిభద్రతల (ఎల్, ఓ) కు సంబందించిన ఆస్తి సంబంధిత నేరాలలో పాల్గొన్న "07" మంది నేరస్థులపైన పిడి యాక్ట్ ఎన్ డి పి ఎస్ నేరాలలో పాల్గొన్న 09 మంది నేరస్తులపై పీ ఐ టి ఎన్డిపిఎస్ యాక్ట్ నమోదు చేసి, జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు మొత్తం 16 మందిని సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది.

**గంజాయి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు...** జిల్లాలో వివిధ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు మరియు ఇతర సంస్థలు నెలకొని ఉన్నందున లక్షలాది యువత తిరుపతి మరియు చుట్టుపక్కల నందు నివసించడం మరియు నిరంతరం రాకపోకలు చేయడం జరుగుతున్నది. జిల్లాలో డ్రగ్స్ గంజాయి నిర్మూలనలో భాగంగా జిల్లా శాంతి భద్రతల అడిషనల్ ఎస్పీ గారి అధ్వర్యంలో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణ, వ్యాపారము గంజాయి సేవించే వారిపైన ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నియంత్రించడమైనది. రాష్ట్ర ప్రభుత్వం మరియు "ఈగల్" సూచనల మేరకు జిల్లా వ్యాప్తంగా 784 డ్రగ్స్ దుర్వినియోగ నిరోధక కమిటీలను డిఎపిసి ఏర్పాటు చేసి అవగాహనా కార్యక్ర మాలు నిర్వహించడం జరిగింది. గంజాయి హాట్ స్పాట్ లను గుర్తించి డ్రోన్ లతో నిరంతర నిఘా ఉంచడం జరిగింది. ఈ ఏడాది "68" గంజాయి (ఎన్‌డిపిఎస్) కేసులు నమోదు చేసి, "762.62" కిలోల గంజాయి 13 వాహనాలను స్వాధీనం చేసుకుని, మొత్తం "179" మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగినది.

**జిల్లా పోలీసులు టెక్నాలజీ ని ఉపయోగించి చేధించిన సంచలనాత్మక కేసుల వివరాలు...** గాజులమండ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక హత్య కేసుకు సంబంధించి వేలిముద్రల ఆధారంగా చనిపోయిన వ్యక్తిని గుర్తించడము ముద్దాయిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. శ్రీకాళహస్తి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన లాభం కొరకు హత్య (మర్డర్ పార్క్ గైన్) కేసులోని నిందితుడిని అతి త్వరితగతిన అరెస్ట్ చేయడం జరిగింది.

**2025వ సంవత్సరం...** 2025 వ సంవత్సరంలో మొత్తం 1096 కేసులు నమోదు కాగా, వాటి ద్వారా 12,22,21,151 మేర ఆర్థిక నష్టం జరిగింది. ఈ కేసులలో 525 కేసులు గుర్తించబడి, 5,66,87,179 మొత్తాన్ని రికవరీ చేయడం జరిగింది. 2025వ సంవత్సరంలో డిటెక్షన్ శాతం 47.90%, రికవరీ శాతం 46.38%.

**అక్రమ మద్యం ఎర్రచందనం అక్రమ రవాణ నియంత్రణ...** అక్రమ మద్యం పై జిల్లా వ్యాప్తంగా 158 కేసులు నమోదు చేసి, 181 నిందితులను అరెస్ట్ చేసి, 690.74 లీటర్ల స్వాధీనం చేసుకోవడం జరిగింది. 02 ఎర్రచందనం కేసులు నమోదు చేసి, 5 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి, రూ.11,87,000 విలువగల 488 కేజీల బరువున్న 19 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**అవగాహన కార్యక్రమాలు (సైబర్ క్రైమ్, మహిళలపై జరిగే నేరాలు, ర్యాగింగ్ నియంత్రణ...** తిరుపతి జిల్లాలో 11 శక్తి (మహిళ) టీమ్స్ లను ఏర్పాటు చేసి 19,388 శక్తి యాప్ ఇన్‌స్టాలేషన్ చేయించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా మహిళా శక్తి సిబ్బంది, మహిళా సంబంధిత నేరాలపై 4296 అవగాహన సదస్సులను పాఠశాలలు, హాస్టల్, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మహిళలపై జరిగే అఘాయిత్యాలను నివారించాలనే ఉద్దేశ్యంతో మహిళా పోలీసులు పాఠశాల పిల్లలకు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ గురించి వివరిస్తూ మరియు సైబర్ నేరాలు, కాల్ మనీ వంటి నేరాలపై మహిళలకు తగిన అవగాహన కల్పిస్తూ, అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో నిరంతరం నిఘా ఉంచి, అవసరమైన చోట కౌన్సెలింగ్ చేస్తూ మహిళలకు రక్షణగా నిలుస్తున్నారు. సైబర్ క్రైమ్ అవగాహనలో భాగంగా జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి విద్యా సంస్థలు, పారిశ్రామిక ప్రాంతాల యందు సైబర్ నేరాల పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలను చైతన్య పరచడం జరిగింది. ప్రతి కళాశాలలో యాంటి ర్యాగింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి, పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు, ట్రాఫిక్ చట్ట అమలు చేశారు. 2024వ సంవత్సరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలలో భాగంగా ఈ చలానా కేసులు 1,10,575 నమోదు కాగా, వాటి ద్వారా రూ.6,63,33,243 వసూలు చేయడం జరిగింది. 2025వ సంవత్స రంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు మరింత విస్తృతంగా నిర్వహించబడగా, ఈ చలానా కేసులు 1,65,930నమోదై రూ.9,86,96,613 వసూలు చేయడం జరిగింది. తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు, తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు, శ్రీకాళహస్తి మహాశివరాత్రి ఉత్సవాలు సహా వివిధ ఉత్సవాలు భక్తుల ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా వారిని పరిరక్షించి విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అన్ని ఉత్సవాల సమయంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, జియో ట్యాగింగ్ ద్వారా తప్పిపోయిన చిన్నపిల్లలు మరియు వృద్ధులను సకాలంలో గుర్తించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. తిరుపతి గంగమ్మ జాతర, సూళ్ళూరుపేట చెంగాలమ్మ జాతర, వెంకటగిరి పోలేరమ్మ జాతర వంటి స్థానిక ఉత్సవాలలో ప్రజలందరికి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన భద్రత కల్పించడమైనది. తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న క్రింది స్థాయి నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు నిరంతరం ఒక వైపు శాంతి భద్రతల పరిరక్షణ, మరో వైపు అసాంఘిక కార్యక్రమాల పైన కఠినంగా వ్యవహరిస్తూ ప్రజలతో మమేకమై ఉండి, ప్రజలకు అన్ని వేళలా మేము ప్రజల వెంట ఉంటామనే లక్ష్యంతో పని చేస్తూ ప్రజల యొక్క భద్రత పరిరక్షణకై చట్ట పరిధిలో పని చేస్తున్నాము. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత అంకిత భావంతో పని చేస్తూ ప్రజల సహకారంతో శాంతి భద్రతలను పరిరక్షిస్తాము.మన దేశం లోనే కాకుండా, ప్రపంచ దేశాలలో ఎంతో పేరుగాంచిన ఈ తిరుపతి జిల్లా ను అన్ని విధాలుగా ముందు ఉంచడానికి మీ వంతు సహాయ సహకారాలు ఆశిస్తూ. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోహర చారి శాంతి భద్రతలు, శ్రీనివాసులు పరిపాలన, నాగభూషణం క్రైమ్, విక్రం ఎస్బీ సి.ఐ వారు పాల్గొన్నారు.

# తుమ్మలగుంటలో వైకుంఠ ఏకాదశికి పటిష్ట భద్రత

## భద్రతపై డీఎస్పీతో చర్చించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

**చంద్రగిరి మేజర్‌న్యూస్:** తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి



ఆలయంలో ఈనెల30వ తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని భక్తుల తాకిడి అదికంగా ఉంటుందన్న సమాచారంతో పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ఆలయం తరపున పోలీసులకు సమాచారం



చేరవేయగా తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు చంద్రగిరి డీఎస్పీ ప్రసాద్, తిరుపతి రూరల్ సీఐ చిన్నగోవిందులు తమ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఆదివారం డీఎస్పీ ప్రసాద్ తమ సిబ్బందితో ఆలయం వద్దకు చేరుకుని ఎక్కడెక్కడ భద్రతా విధులు చేపట్టాలన్న విషయా లను చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ద్వారా అడగి తెలుసుకున్నారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసియున్న క్యూలైన్లను పరిశీలించిన ఆయన ఆలయం లోపలకి వెళ్లడం, బయటకు వచ్చే మార్గాల వద్ద తోపులాట లేకుండా పోలీసులను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీఐపీలు వచ్చిన సమయంలో బయటకు వచ్చే దారిగుండానే లోనికి తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఉన్నందున ఆ సమయంలో ఇబ్బంది రాకుండా చూసుకోవాలని తమ సిబ్బందికి సూచించారు. గ్రామ శివార్లలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలో మాత్రమే వాహనాలు పార్క్ చేయించాలని, భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. అంతకు ముందు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, హర్షిత్‌రెడ్డిలు డీఎస్పీతో కలసి ఏఏ ప్రాంతాల్లో భద్రతను ఏర్పాటు చేయాలన్న ప్రదేశాలను చూపించారు. కాగా ఆలయం వద్ద ఏలాంటి తోపులాట, తొక్కిసలాటకు తావు లేకుండా పటిష్టంగా క్యూలైన్లను ఏర్పాటు చేయనున్నట్టు మోహిత్‌రెడ్డి డీఎస్పీ ప్రసాద్‌కు వివరించారు. చివరగా డీఎస్పీ ప్రసాద్ తుమ్మలగుంట ఆలయం వద్ద భద్రతా విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది భద్రతాపరమైన సూచనలు, సలహాలు అందించారు.

## నేడు కుప్పంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం

**కుప్పం, మేజర్‌న్యూస్:** నేడు కుప్పం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కడ పీడీ వికాస్ మర్మత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కుప్పం నియోజకవర్గ ప్రజలు ఏవైనా సమస్యలు ఉంటే అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తెలియజేయాలన్నారు. నియోజకవర్గ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పోలీస్ కార్యాలయంలో నేటి పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టమ్ రద్దు

### తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు నిర్వహించాల్సిన 'పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రసల్ సిస్టమ్' కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా భద్రతా ఏర్పాట్లు, విధి నిర్వహణ అవసరాల దృష్ట్యా, తాత్కాలికంగా రద్దు చేయడం జరిగిందని తెలిపారు. అత్యవసరంగా ఏవైనా ఫిర్యాదులు లేదా సమస్యలు ఉన్న ప్రజలు, తమకు సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించవలసిందిగా కోరారు.

## జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్‌గా శివకుమార్

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గానికి సంబంధించి జిల్లా సోషల్ మీడియా



టీంలో కోకన్వీనర్‌గా జె.శివకుమార్‌ను నియమించడం జరిగిందన్నారు. అందువల్ల శివ కుమార్‌ను స్థానిక బిజెపి నాయకులు జిల్లా కార్యదర్శి జిఆర్ ప్రభాకర్, రాజశేఖర్, గోవిందస్వామి, అనిల్, మనోహర్ గుప్తా ఆధ్వర్యంలో శివకుమార్‌కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. వీరందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. శివకుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా పార్టీ అభివృద్ధికి తాను నిరంతరంగా పనిచేస్తానని తెలియజేశారు.

## ఏపీ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్‌గా రాము గుప్త



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్ మెంబర్‌గా శ్రీకాళహస్తి పట్టణం అరుణ మెడికల్స్ అధినేత రాము గుప్త అత్యధిక ఓట్లతో ఎన్నికయ్యారు. రాష్ట్రస్థాయిలో హెూరాహెూరీగా జరిగిన ఎన్నికలల్లో ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ప్యానల్ ఆరు మంది అభ్యర్థులను బలపరిచింది. కెమిస్ట్ డ్రగ్గిస్ట్ బలపరిచిన ఆరు మంది ఘన విజయం సాధించారు. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ కౌన్సిల్లో 60,937 మంది ఫార్మాసిస్టులు ఓటర్లుగా ఉన్నారు. వీరికి డిసెంబర్ 11 నుంచి 15 వరకు పోస్టల్ ద్వారా బ్యాలెట్ పేపర్లు అందాయి. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారానే వినియోగించుకోవాలి. ఈనెల 16 నుంచి 24 వరకు రిజిస్టర్ పోస్టు ద్వారా తమ పోస్టల్ బ్యాలెట్ పేపర్ ను ఏపీ ఫార్మసీ కౌన్సిల్, విజయవాడకు పంపించారు. ఏపీ ఫార్మసీ కౌన్సిల్ విజయవాడలో ఈనెల 27 శనివారం అర్ధరాత్రి వరకు ఓట్ల లెక్కింపు నిర్వహించారు. 22,120 ఓట్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకున్నారు. ఇందులో 20,320 ఓట్లు చెల్లుబాటు అయ్యాయి. శనివారం అర్ధరాత్రి వరకు జరిగిన కౌంటింగ్‌లో ఏపీ కెమిస్ట్ డ్రగ్గిస్ట్ ప్యానల్‌కి చెందిన ఆరు మంది ఘన విజయం సాధించారు. శ్రీకాళహస్తి కి చెందిన అరుణ మెడికల్స్ అధినేత రాము గుప్తాకు 12,798 అత్యధిక ఓట్లతో ఘన విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి పట్టణం చెందిన స్నేహితులు, శ్రేయోభిలాషులు, మెడికల్ షాప్ యజమానిలు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తమ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి సుబ్బరాము గుప్త కృతజ్ఞతలు తెలిపారు.

## శరవేగంగా పంచాయతీల అభివృద్ధి

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ , రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం , పికెఎం-ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు ,రెస్కో చైర్మన్ ప్రతాప్ ,మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్‌ల చొరవతో కుప్పం మండల గోనుగూరు పంచాయితీలో





ఆదివారం నూతన ఇనుప కరెంట్ స్తంబాలకు మరమ్మతులు చేసి మార్చారని మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పవన్,స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, స్థానిక ప్రజలు ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి చౌడప్ప,మండల ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ ,కో యూనిట్ రమేష్ ,పార్టీ అధ్యక్షుడు కార్తిక్ ,ఐటీడీపీ వినోద్ మరియు టీడీపి నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:**



141వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసి, కేక్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ నందు సుదీర్ఘ కాలం పాటు వివిధ స్థాయిల్లో పనిచేసినటువంటి సీనియర్ నాయకులు, ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు ఘనంగా సన్మానం చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ 140 సంవత్సరాల పాటు సుదీర్ఘ చరిత్ర కలిగినటువంటి ఘనమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ పేదల ప్రజల పార్టీ అని భారతదేశాన్ని బ్రిటిష్ వారి కబంధ హస్తాల నుండి విముక్తి కలిగించి దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువును అందించినటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఈనాడు ప్రజలు సుభిక్షంగా ఉన్నారంటే ఆనాడు కాంగ్రెస్ పార్టీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైనటువంటి నిర్ణయాలేనని వాటిలో భాగంగా సాగునీటి ప్రాజెక్టులు, కేంద్ర ప్రభుత్వ పరిశ్రమలు, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థలు (ఐఐటీ, ఐసర్, ప్రభుత్వ మెడికల్ కాలేజీలు,), సాంకేతిక విప్లవం(గ్లోబలైజేషన్), ఇస్రో వంటి వాటిని ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయిలో భారతదేశాన్ని ముందుండే విధంగా నడిపించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అంటే ఉద్యమాల పార్టీ అని, అదేవిధంగా ఆంధ్ర రాష్ట్రంలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జిల్లాలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన పార్టీకి పూర్వ వైభవం సంతరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోసం నిత్యం శ్రమిస్తూ, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నటువంటి కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి జిల్లా సెల్ అధ్యక్షులు జ్యోతిశ్వర్ నాయక్, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోని వార్లకు దుశాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అజిత్, నాగరాజు, అరుణ్, మహేష్, చరణ్, మాస్ పాల్గొన్నారు.